teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక




51,000 అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందించనున్న ప్రధాని






ములుగు | సంపుటి : 03 | సంచిక : 183 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 29 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కాళేశ్వరం కమిషన్ చేతికి కీలక ఆధారాలు

**పలు డాక్యుమెంట్లను కమిషన్‌కు అందించిన వెంకటేశ్వర్లు**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ విచారణ వేగంగా సాగుతోంది. సోమవారం విశ్రాంతి ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక డాక్యుమెంట్లను కమిషన్ కు అందించారు. కాళేశ్వరం డీపీఆర్ ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా నల్లా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఫైళ్లను కమిషన్ కు హ్యాండోవర్ చేశారు. కాళేశ్వరం డిజైన్లను ఫైనల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్ కు అందించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా.. మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

# 2026లో జనాభా లెక్కలు

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

**దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి.**

**2026 వరకు కొనసాగనున్న ప్రక్రియ**

- సెన్సెస్ తర్వాత లోక్‌సభ సీట్ల పునర్విభజన
- జనగణనపై కేంద్రం కీలక ప్రకటన
- చివరి సారిగా 2011లో జనాభా లెక్కలు

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జనగణన పూర్తి కావడా నికి దాదాపు 18 నెలల సమయం పడుతుంద ని అధికారులు అంచనా వేస్తున్నారు. హోం శాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనా భా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.

మిగతా 2 లో






## హోంమంత్రి వైఫల్యం వల్లనే టీజీఎస్పీలో ఉద్రిక్తత

**ఇంతటి పరిస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలి**

**కానిస్టేబుళ్ల మానసిక స్థితి డీజీపీకి తెలియందికాదు**

**రేవంత్ రెడ్డి మౌనం వల్లనే పరిస్థితి మరింత తీవ్రతరం**

**పోలీసుల ఆందోళనపై స్పందించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్పీ**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): బెటాలియన్ పోలీసుల ఆందోళనపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా (ఎక్స్) వేదికగా సోమవారం పోస్టు పెట్టారు. తెలంగాణ హోంమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లనే నేడు టీజీఎస్పీలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. యూనిఫాం ధరించిన స్పెషల్ పోలీసులే ఉద్యమకారులై ధర్నాల్లో పాల్గొనడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నడూ చూడలేదు. వాళ్లకు ఇంతటి తీవ్రమైన పరిస్థితి

మిగతా 2 లో




## దీపావళి వేళ 144 సెక్షన్.. బీజేపీ ఆసక్తికర పోస్ట్

**హిందూ పండుగలపై వివక్షత.. టీబీజేపీ ఆరోపణలు**

**దీపావళికి ఎలాంటి సంబంధం లేదు: హైదరాబాద్ సీపీ**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పరిధిలో నెల రోజుల పాటు 144 సెక్షన్ విధిస్తూ హైదరాబాద్ సీపీ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఆంక్షలు అక్టోబర్ 27 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 28 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఐదుగురికి

మిగతా 2 లో

## సచివాలయ భద్రతా సిబ్బందిపై ప్రభుత్వం నిఘా

**సోషల్ మీడియోలో లైక్, షేర్ చేస్తే చర్యలు**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బెటాలియన్ పోలీసుల ఆందోళనల నేపథ్యంలో సచివాలయ భద్రతా సిబ్బందిపై ప్రభుత్వం నిఘా పెంచింది. సిబ్బంది కదలికలు, వారి సోషల్ మీడియా యాక్టివిటీస్ పై ఫోకస్ పెంచింది. ఈ మేరకు సోమవారం సచివాలయ సిబ్బందికి పలు ఆదేశాలను చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ వో) జారీ చేశారు. ఇవాళ్టి నుంచి సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని ఐదుగురి కంటే ఎక్కువ మంది

మిగతా 2 లో





## జన్వాడ ఫామ్ హౌస్ కేసులో హైకోర్టు కీలక నిర్ణయం

**రెండు రోజులు సమయం ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ**

**జన్వాడ ఫామ్ హౌస్ కేసులో రాజ్ పాకాల పోలీసుల విచారణకు హాజరయ్యేందుకు రెండు రోజులు సమయం ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారమే విచారణలో ముందుకు వెళ్లాలని కోర్టు పోలీసులకు సూచించింది.**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): మోకిలా పోలీసులు కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు. బీఎన్ఎస్ యాక్ట్ 35(3) సెక్షన్ ప్రకారం ఈ నోటీసులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. రాజ్ పాకాల ఇంట్లో లేకపోవడంతో ఓరియన్ విల్లాస్‌లోని నెంబర్ 40 విల్లాకు ఈ నోటీసులను పోలీసులు అంటించిన

మిగతా 2 లో

## తరుగులేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**సన్న రకం వరి ధాన్యానికి 500 రూ. బోనస్ చెల్లిస్తాం**

**మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన**



02

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో భారీ ప్రక్షాలన

**70 స్పెషల్, డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాలన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో 70 మంది

మిగతా 2 లో

## పోలీసుల ఆందోళనలతో అప్రమత్తమైన పోలీస్ శాఖ

**రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రత సిబ్బందిని మారుస్తూ నిర్ణయం**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): బెటాలియన్ పోలీసుల ఆందోళనలతో తెలంగాణ పోలీస్ శాఖ అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రత సిబ్బందిని మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ మార్చింది. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు లను

మిగతా 2 లో




## దసరాకే కాదు.. దీపావళికీ "రైతులను" దివాళా తీయిస్తారా

**రైతుల గోస పట్టడం లేదా..?**

**ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా మండిపడ్డ మాజీ మంత్రి కేటీర్**

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా

మిగతా 2 లో



## కులగణనపై ఈ నెల 30న కీలక సమావేశం

**నవంబర్ 30 లోగా సర్వే పూర్తికి ఇప్పటికే నిర్ణయం**



.. వివరాలు 2లో

# 2026లో జనాభా లెక్కలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్–82, ఆర్టికల్–170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

## తరుగులేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): పెద్దపల్లి జిల్లా మంథని మార్కెట్ యార్డుతో పాటు ఎక్లాస్ పూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు మంత్రి శ్రీధర్ బాబు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు శ్రీధర్ బాబు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేయాలని రైతులు పండించిన పంటను తరుగు లేకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల సిబ్బందిని, అధికారులను ఆదేశించారు మంత్రి శ్రీధర్ బాబు. రాష్ట్రంలో రైతులకు 18 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ చేశామని రుణమాఫీ కానీ వారికి టెక్నికల్ సమస్యలు తొలగించి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలుతో పాటు సన్న రకం వరి ధాన్యం పండించిన రైతులందరికీ క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో భారీ ప్రక్షాలన

**మొదటి పేజీ తరువాయి**

డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్‌వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

## పోలీసుల ఆందోళనలతో అప్రమత్తమైన పోలీస్ శాఖ




**మొదటి పేజీ తరువాయి**

నియమించారు. ఈ మార్పులను సోమవారం నుంచే అమలు చేశారు. కాగా, గతకొన్ని రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనలు చేస్తున్నారు. కర్నాటక, తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇప్పటికే సెలవుల విషయంలో వెనక్కి తగ్గినట్లు పోలీస్ శాఖ ప్రకటన విడుదల చేసినా ఆందోళనలు ఆగడం లేదు. దీంతో సీఎం రేవంత్ ఇంటివద్ద విధులు నిర్వహిస్తున్న బెటాలియన్ పోలీసులను మారుస్తూ డిపార్ట్‌మెట్ కీలక నిర్ణయం తీసుకుంది.

## దసరాకే కాదు.. దీపావళికీ "రైతులను" దివాళా తీయిస్తారా

**మొదటి పేజీ తరువాయి**

వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా.. అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా.. అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా.. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు.. రైతులంటే ఎందుకంత అలుసు.. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా.. అర్థించడం తప్ప అక్రోశించడం తెలియని అమాయకులైనందుకా.. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి. అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## హోంమంత్రి వైఫల్యం వల్లనే టీజీఎస్‌పీలో ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి**

ఎందుకొచ్చిందో ఒకసారి ఆలోచించాలి. ప్రస్తుతం పోలీస్ శాఖను గుప్పిట్లో పెట్టుకున్న రేవంత్ రెడ్డి దీనిపై ఇంతవరకు స్పందించకపోవడం, ప్రకటన విడుదల చేయకపోవడం మంచిది కాదు. రేవంత్ రెడ్డి మౌనం వల్లనే పరిస్థితి మరింత తీవ్రతరం అవుతున్నది. ఆయన సకాలంలో స్పందించి ఉంటే ఈ సమస్య తలెత్తేది కాదు. సమస్యను పరిష్కరించకపోగా సీఎం డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగుతున్నారు. తరచూ పోలీసు కుటుంబం వచ్చాను అని చెప్పుకోవడం కాదని ముందు వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి' అని సీఎం రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. అంతేకాదు.. అసంతృప్తితో ఉన్న కానిస్టేబుళ్ల మానసిక స్థితి ఏంటో తెలంగాణ డీజీపీ జితేందర్‌కు తెలియంది కాదు. వాళ్ల పేదరికం, గ్రామీణ నేపథ్యం, కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సస్పెన్షన్లను, బర్తరఫ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ ఆందోళన సందర్భంగా చాలా సమస్యలు (బెటాలియన్లలో వెట్టిచాకిరీ మరియు అవినీతి లాంటివి) డీజీపీ దృష్టికి వచ్చుంటాయి. వాటి పరిష్కారాలకు త్వరితగతిన చర్యలు చేపట్టాలి డీజీపీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆందోళనలు చేస్తున్న పోలీసులు కూడా సంయమనం పాటించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిక్వెస్ట్ చేశారు.

## కులగణనపై ఈ నెల 30న కీలక సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): కులగణన పై ఈ నెల 30న గాంధీభవన్ లో కీలక సమావేశం నిర్వహించాలని టీపీసీసీ నిర్ణయించింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. కుల గణన సమావేశంలో మంత్రులు, విప్ లు, డీసీసీ అధ్యక్షులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 4నుండి 19వరకు కుల గణన సర్వే నిర్వహించాలని, నవంబర్ 30వ తేదీ లోగా సర్వే పూర్తి చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టనున్న నేపథ్యంలో త్వరలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అన్ని కు సంఘాల నేతలు, మేధావులు, ఉద్యమకారులతో నిర్వహించే ఈ సభకు రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా రావాలని టీపీసీసీ ఆహ్వానించింది. మహారాష్ట్ర , జారండ్ ఎన్నికల నేపథ్యంలో వీలు చూసుకుని రాహుల్ గాంధీ చెప్పడంతో అందుకు సన్నాహకంగా 30వ తేదీన టీపీసీసీ కుల గణన సమావేశం నిర్వహిస్తుంది.

## 51,000 అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందించనున్న ప్రధాని

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 28(తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్తగా నియమితులైన యువతకు 51 వేలకు పైగా అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేయనున్నారు. రోజ్‌గార్ మేళా దేశవ్యాప్తంగా 40 ప్రదేశాలలో నిర్వహించబడుతుంది, వివిధ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో కేంద్ర ప్రభుత్వంలో చేరిన వారితో రోజ్‌గార్ మేళా ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రధానమంత్రి నిబద్ధతను హైలైట్ చేస్తుంది. దేశ నిర్మాణానికి తోడ్పడేందుకు యువకులకు అర్థవంతమైన అవకాశాలను అందించడం ద్వారా వారికి సాధికారతను కల్పిస్తుంది. కొత్తగా నియమించబడిన రిక్రూట్‌లు ఐగోట్ కర్మయోగి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ మాడ్యూల్ అయిన కర్మయోగి ప్రారంభం ద్వారా పునాది శిక్షణను చేపట్టడానికి అవకాశం ఉంటుంది. 1400కు పైగా ఇ-లెర్నింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి, ఇవి రిక్రూట్‌మెంట్లకు అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉండి, వారి పాత్రలను సమర్థవంతంగా అందించడానికి మరియు విక్షిత్ భారత్‌ను నిర్మించడానికి పని చేస్తాయి.

## దీపావళి వేళ 144 సెక్షన్.. బీజేపీ ఆసక్తికర పోస్ట్

**మొదటి పేజీ తరువాయి**

మించి రోడ్లపై, ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాల్లో గుమిగూడొద్దని స్పష్టం చేశారు. నిరసనలు, ధర్నాలు ధర్నాచౌక్‌లో తప్ప ఇతర ప్రదేశాల్లో అనుమతి లేదు. ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ బీజేపీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ మరో వర్గంపై వివక్ష చూపడమేనా కాంగ్రెస సెక్యులరిజం అని ప్రశ్నించింది. హిందూ పండుగలపై వివక్ష కొనసాగుతోందని ఆరోపించింది. ప్రతి పండుగకు ఏదో విధంగా కక్ష్య సాధింపు చర్యలు తీసుకుంటుందని ఫైర్ అయింది. హిందూ పండుగలపై కాంగ్రెస్‌కు ఎందుకింత ద్వేషం? అని ఫోటో పోస్ట్ చేసింది. దసరా నవరాత్రుల్లో డీజే బ్యాన్, దీపావళి పండుగ వేళలో 144 సెక్షన్, వినాయక నిమజ్జనంపై ఆంక్షలు పెట్టిన విధానం, బతుకమ్మ పండుగకు కరెంట్ తీసేసిన వైనం.. అని తెలంగాణ బీజేపీ పోస్టర్‌లో పేర్కొంది.




**దీపావళి వేడుకలకు ఎలాంటి సంబంధం లేదు: హైదరాబాద్ సీపీ**

అదేవిధంగా 144 %వవ్షిఱశీఅ% 144 సెక్షన్ విధింపు ప్రస్తుతం చర్చానీయశంగా మారింది. కొంత మంది కావాలని సోషల్ మీడియాలో నెల రోజుల పాటు కర్ఫ్యూ అంటూ కూడా పుకార్లు వ్యాప్తి చేస్తున్నారని %ఎఎవతీఖఎఝఎ జూ% హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సీరియస్ అయ్యారు. దీనిపై తాజాగా ఎక్స్ వేదికగా సీపీ సీవీ ఆనంద్ క్లారిటీ ఇచ్చారు. ఈ నోటిఫికేషన్‌కి %ణఱఖ్మశ్రీఱ టవర్‌ఱఖ్మశ్రీ% దీపావళి పండుగ వేడుకలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అనేక రకాల ఆందోళనలు, సచివాలయం, సీఎం నివాసం, డీజీపీ కార్యాలయం, రాజ్‌భవన్ మొదలైన వాటిపై కొన్ని గ్రూపులు ఆకస్మిక దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ తెలిపిందని పేర్కొన్నారు. అందుకే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇచ్చామన్నారు. అవసరాన్ని బట్టి దేశవ్యాప్తంగా పోలీసులు ఇలాంటి విధానాలు అవలంబిస్తారని, ఇది కర్ఫ్యూ కాదు.. కొందరు తప్పుడు క్లెయిమ్ చేస్తున్నారని క్లారిటీ ఇచ్చారు.

## సచివాలయ భద్రతా సిబ్బందిపై ప్రభుత్వం నిఘా

**మొదటి పేజీ తరువాయి**

గుమికూడటం, ధర్నాలు, రాస్తారోకోలు, సచివాలయ ముట్టడి లాంటి వాటిల్లో పాల్గొంటే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు, బంధువులకు, మిత్రులకు తోటి సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. రాష్ట్రానికి అతి ముఖ్యమైన సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నందున ఇక్కడి సిబ్బంది అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని, ఏ ఒక్కరు తప్పు చేసినా ఆ ప్రభావం అందరి మీద పడుతుందని పేర్కొన్నారు. కొంతమంది వాట్సాప్ గ్రూప్ లో అడ్మిన్ గా వ్యవహరిస్తూ మిగతా సిబ్బందిని ఆ గ్రూప్ లలో యాడ్ చేస్తూ టీజీఎస్పీ వ్యవస్థ గురించి, పోలీసు ఉన్నతాధికారుల గురించి రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని, కానీ మీ ప్రతి కదలికపై నిఘా పెట్టామని తెలిపారు. అటువంటి గ్రూప్ లలో ఎవరైనా ఉంటే తక్షణమే ఎగ్జిట్ కావాలని ఆదేశించారు. మీరు, మీ కుటుంబ సభ్యులు ఎటువంటి ధర్నాలలో, ర్యాలీలు, రాస్తారోకోలు వంటి అనుమతి లేని కార్యక్రమాల్లో పాల్గొంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం, పోలీసు అధికారులకు వ్యతిరేకంగా వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా గ్రామ్, టెలిగ్రామ్ లలో టీజీఎస్పీ వ్యవస్థ, పోలీసు ఆఫీసర్లు, ప్రభుత్వం గురించి వ్యతిరేకంగా రెచ్చగొట్టేలా పోస్టులు చేయడం లేదా అలాంటి వాటికి లైక్, షేర్, కామెంట్ లాంటివి చేయవద్దని ఒక వేళ అలా చేస్తే వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని సీఎస్ వో హెచ్చరించారు.

## జన్వాడ ఫామ్ హౌస్ కేసులో హైకోర్టు కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

విషయం తెలిసిందే. పోలీసులు తనని అక్రమంగా అరెస్టు చెయ్యాలని ప్రయత్నాలు చేస్తున్నారన్న సమాచారం నేపథ్యంలో రాజ్ పాకాల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజ్ పాకాల దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి బెంచ్ విచారించింది. పిటిషన్ తరపు న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు. రాజ్ పాకాల ఇంట్లో పార్టీ చేసుకుంటే అక్రమంగా పోలీసులు వచ్చి దాడి చేశారు. రాజ్ పాకాల ఉద్యోగికి డ్రగ్ పాజిటివ్ వస్తే రాజ్ పాకాలను నిందితుడిగా చేర్చారు. డ్రగ్స్ టెస్ట్‌కు సాంపుల్ ఇవ్వాలని మహిళలను ఇబ్బంది పెట్టారు. ప్రతిపక్ష నేత కేటీఆర్ బావమరిది కనుకనే ఆయన్ను టార్గెట్ చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే కేసులు పెట్టారు అని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. మేము అరెస్ట్ చేస్తామని ఎక్కడ చెప్పలేదు. ఇప్పటి వరకు ఈ కేసులో ఎవరినీ అరెస్ట్ చేయలేదు. అక్రమంగా మద్యం బాటిళ్లు లభించడంతో పాటు ఒక వ్యక్తికి డ్రగ్ తీసుకున్నట్లు పాజిటివ్ వచ్చింది. ఇందులో రాజకీయ దురుద్దేశం లేదు. రాజ్ పాకాలకు నిబంధనల ప్రకారమే 41%ఖ% నోటీసులు ఇచ్చాం అని కోర్టుకు ఏఏజీ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. తర్వాత మళ్లీ రాజ్ పాకాల న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు నిపించారు. రాజ్ పాకాలకు ఈరోజు ఉదయం 9:30 గంటలకు నోటీసు ఇచ్చి ఉదయం 11.00 గంటలకు విచారణకు రమ్మన్నారని తెలిపారు. మాకు అరెస్ట్ చేసే ఉద్దేశం లేదు. విచారణకు రాకపోతే అరెస్ట్ చేస్తామని నోటీసులో పేర్కొన్నారు. విచారణలో సమాచారం లేదా ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటాం అని ఏఏజీ కోర్టుకు తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎట్టకేలకు దిగొచ్చిన చైనా

నాలుగేళ్ల ప్రతిష్టంభన ముగిసింది. భారత్ చైనాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఎల్ఏసీలో ఇరు సైన్యాల మధ్య ఇకపై ఘర్షణలు ఉండవనే ఆశ మళ్లీ మొగ్గతొడిగింది. భారత్, చైనా రైవల్రీ ఆటలో హాల్ట్ రావడంతో రెండు దేశాల మధ్య వాతావరణం చల్లారిందనే సూచనలు కనిపిస్తున్నాయి. 40 మంది ప్రాణాలు తీసిన నాలుగేళ్ల నాటి ఘర్షణకు తర్వాత ఇది ఇరు దేశాల సంబంధంలో కీలక ముందుడుగేనని చెప్పాలి..భారత్ ? చైనా మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి తూర్పు లడఖ్‌లో దాదాపు నాలుగేళ్ల సైనిక ప్రతిష్టంభనను ముగించడానికి ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం నియంత్రణ రేఖ వద్ద ఇరు దేశాల బలగాల ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభమైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్ లోని కీలక ప్రాంతాలైన డెస్పాంగ్, డెమ్చోక్ నుంచి కొన్ని తాత్కాలిక సైనిక స్థావరాలను, తాత్కాలిక నిర్మాణాలను ఇరు దేశాలు తొలగిస్తున్నాయని రక్షణ వర్గాలు తెలిపాయి. బలగాల ఉపసంహరణ ప్రక్రియ అంతా పూర్తయిన తరువాత మరో నాలుగైదు రోజుల్లో ఈ రెండు ప్రాంతాల్లో పెట్రోలింగ్ ను పునరుద్దరించనున్నట్లు తెలుస్తోంది.తూర్పు లడఖ్‌లోని గల్వాన్ లోయలో 2020 జూన్ 15న భారత్ ? చైనా సైనికుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘర్షణలో ఇరవై మందికిపైగా భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సరిహద్దులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఎల్ఏసీ వెంబడి ఇరు దేశాలు భారీగా సైనిక బలగాలను మోహరించాయి. అక్కడ తాత్కాలిక నిర్మాణాలు, సైనిక స్థావరాలను ఏర్పాటు చేశాయి. ఎల్ఏసీ సరిహద్దుల్లో ఉద్రిక్తత వాతావరణాన్ని తగ్గించేందుకు ఇరు దేశాల సైనిక అధిపతుల మధ్య పలు దఫాలుగా చర్చలు జరిగినా సఫలం కాలేదు.ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పదం కుదిరింది. రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ఈ ఒప్పందాన్ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ ధ్రువీకరించారు. దీంతో వాస్తవాధీన రేఖ వెంబడి 2020 గల్వాన్ ఘర్షణకు ముందు నాటి యథాస్థితి కొనసాగనుంది. ఇక నుంచి 2020లో గస్తీ నిర్వహించిన సైనికులు పెట్రోలింగ్ పాయింట్లకు స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఒకవైపు స్నేహ హస్తం చూపిస్తున్నట్లే చూపించి, మరో చేత్తో గన్ గురిపెట్టే బుద్ధి చైనాది. అందుకే, ఇప్పుడు ఈ అనుమానాలు. 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధం తర్వాత చైనా ఓవరాక్షన్ చాలా సార్లు హద్దు మీరింది. 1975 నుండీ సరిహద్దులో ఎన్నో సార్లు ఆక్రమణలకు పాల్పడింది. భారత్ సహనాన్ని అవకాశంగా తీసుకొని రెచ్చిపోయింది. అయితే, నాలుగేళ్ల క్రితం 40 మందిని బలితీసుకున్న గాల్వాన్ లోయ ఘర్షణలతో అది పీక్స్‌కెళ్లింది. కట్ చేస్తే.. ఇప్పుడు, రెండు దేశాలూ 'బోర్డర్ పెట్రోల్ ఒప్పందానికి' వచ్చాయి.అక్టోబర్ 22 నుండి 24 వరకూ రష్యాలో బ్రిక్స్ సదస్సులో భారత ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌లు మాట్లాడుకునే అవకాశం ఉందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. నాలుగేళ్లుగా తూర్పు లడఖ్‌లోని వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి సైనిక ప్రతిష్టంభనను పరిష్కరించే ప్రయత్నాలలో ఈ ఒప్పందం కీలకమైన పురోగతిగా కనిపిస్తోంది. ఈ ఒప్పందంతో.. భారత్, చైనా మధ్య వాస్తవాధీన రేఖలో పెట్రోలింగ్ నిర్వహించే హక్కులను పునరుద్ధరించడానికి రెండు దేశాలూ అంగీకరించాయి. దీనితో, లడఖ్‌కు ఉత్తరాన ఉన్న డెప్సాంగ్ మైదానాలు, దక్షిణాన డెమ్‌చోక్ ఎల్ఎసి వెంబడి, పాత పెట్రోలింగ్ పాయింట్ల వరకు పెట్రోలింగ్ నిర్వహించుకోవచ్చు. అంటే డేప్సాంగ్ మైదానాల్లో, డెమ్‌చోక్‌లోని చార్డింగ్ నుల్లాలో పెట్రోలింగ్ పాయింట్ వరకు భారత సైనికులు పెట్రోలింగ్ చేయొచ్చు. ఇక, ఈ ఒప్పందంలో భాగంగానే, తూర్పు ప్రాంతంలో, ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని సున్నితమైన ప్రదేశాలకు సంబంధించి కొన్ని పరస్పర ఒప్పందాలు కూడా చేసుకున్నట్లు తెలుస్తోంది.నాలుగేళ్ల క్రితం, 2020లో ఘర్షణలు చోటుచేసుకున్న గాల్వాన్ వ్యాలీ, పాంగోంగ్ త్సో పాయింట్లను రెండు సంవత్సరాల క్రితం బఫర్ జోన్‌లు ఏర్పాటు చేసి, దళాలను విడదీశారు. గతంలో ఇక్కడ పెట్రోలింగ్ చేసే సైనికులు 13 నుండి 18 మంది ఉండగా.. ఘర్షణను నివారించడానికి కనీసం 14 నుండి 15 మంది సైనికులు గస్తీలో ఉంటారని నిర్ణయించారు. ఇక, ఇప్పుడు, ఇరుపక్షాల పెట్రోలింగ్ పరస్పరం మార్చుకోడానికి ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్ చేసే క్రమంలో రెండు వైపుల నుండీ సమన్వయం ఉంటుందనీ.. ఒకరికొకరు సమాచారం ఇచ్చిపుచ్చుకుంటాయని ఒప్పందంలో పొందుపరిచారు. ఇందులో భాగంగా, నెలవారీ ప్రాతిపదికన, కేస్-టు-కేస్ ఆధారంగా కమాండర్, కో-కమాండర్ స్థాయి సమావేశాలు కూడా నిర్వహించాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఇప్పటివరకు కుదిరిన అవగాహన ప్రకారం, డెప్సాంగ్‌లోని కీలక ప్రాంతాల నుండి చైనా దళాలు ఉపసంహరించుకుంటాయి. అయితే, ఇది లడఖ్‌లో రాబోయే తీవ్రమైన శీతాకాల ప్రణాళికలో భాగమేనని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. 2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకున్న ఘర్షణ తర్వాత భారత్-చైనా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే సరిహద్దుల వెంబడి ఇరువైపులా భారీగా బలగాలను మోహరించాయి. దాదాపు 68 వేల మంది సైన్యాన్ని భారత్ సరిహద్దుకు పంపించింది. సరిహద్దుల్లో డ్రాగన్ సైన్యం ఏదైనా కవ్వింపులకు పాల్పడితే.. దానికి దీటుగా స్పందించేందుకు ఇండియన్ ఆర్మీ అన్నివిధాలా సిద్ధమైంది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం కోసం ఆర్మీ కమాండర్ స్థాయిలో గత నాలుగేళ్లుగా చర్చలు జరుగుతూనే ఉండగా.. తాజాగా కీలక పురోగతి కనిపించింది. దీనితో, అంతర్జాతీయ ఫోరమ్‌లలో రెండు దేశాల మధ్య ఉన్నత-స్థాయి దౌత్య చర్చలు సులభతరం అవుతాయి. అలాగే, ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడతాయి. దీనితో పాటు, సరిహద్దులో భారత్ చేస్తున్న మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆటంకం కలగకుండా ఉంటుంది. ఇక, చైనా విషయానికొస్తే, ఇతర ప్రపంచ ఉద్రిక్తతల మధ్య భారతదేశంతో సరిహద్దు వివాదాలను తగ్గించడం దానికి వ్యూహాత్మక లాభమనే చెప్పాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రామ బాణం

## -దీపావళి లోపు బాంబు పేలుతుందన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు టిఆర్ఎస్ దూకుడు
## - హామీల అమలు కై పోరుబాట
## - నేడు వనపర్తిలో భారీ సభ



వనపర్తి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది, ఇంతకాలం అధికార కాంగ్రెస్ పార్టీ సమయం ఇచ్చిన అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి అవతరించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై రామ బాణం వదలడానికి సిద్ధమయ్యారు, దీనికి కౌంటర్ గా దీపావళిలోపు తెలంగాణలో బాంబు పేలుతుందని కాంగ్రెస్ పార్టీ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ నేడు వనపర్తిలో భారీ ఎత్తున ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక హామీలను విస్మరించిన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ పోరు బాటకు ప్రజాక్షేత్రంలోకి బయలుదేరింది. రాష్ట్రంలో ఇప్పటికే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పెద్ద ఎత్తున సదస్సుల పేరుతో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తున్నారు. 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేస్తామని వంద రోజులలో అన్ని హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని చూపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినా కూడా ఇచ్చిన హామీలు గాలికి వదిలి గాలి మోటార్లలో తిరుగుతున్నాడని టిఆర్ఎస్ పార్టీ పదేపదే ఆరోపిస్తుంది, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదినం 2023 డిసెంబర్ 9 పూర్తయి మళ్ళీ 2024 డిసెంబర్ 9 జన్మదిన వేడుకలు వస్తున్న కూడా ఇచ్చిన హామీలకు అడ్రస్ లేకుండా పోతుందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికే పదేపదే ఆరోపించారు, రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటూ 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ రైతు బంధు పథకం పేరుతో అధికారంలోకి వచ్చింది, ఆనాటి నుంచి 2023 ఎన్నికల వరకు దాదాపు రెండు పర్యాయాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని రైతులకు విశ్వాసాన్ని విస్మరించకుండా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు ప్రభుత్వంగా వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా తమ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేసిందని టిఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు ప్రభుత్వంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడానికి అదే పాట పాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా పేర్కొంటూ రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా పేరు మార్చి ఎకరాకు 5000 కాదు 7500 పెట్టుబడి సహాయం కింద ఇస్తామని ఏకకాలంలో 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ రెండు పథకాలను విస్మరించి ఇచ్చిన మాట నిలుపుకోలేదని రాష్ట్రంలో ఇప్పటికే రైతులు ఆరోపిస్తున్నారు, రైతు భరోసా పథకం అమలు చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా పథకానికి సంబంధించి ఎలాంటి విధివిధానాలను రూపొందించలేదు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాల పేరుతో సమీక్షల పేరుతో కాలం గడిపి చివరకు దసరా పండుగ రోజు రైతు భరోసా విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పి చేతులెత్తేసిందని రైతు భరోసా పథకం ఈ వానాకాలం ఖరీఫ్ సీజన్ సంబంధించి ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా రైతులలో ఒక్కసారిగా ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చింది, ఇప్పుడు అప్పుడు అంటూ చివరకు రైతు భరోసా ఈ సీజన్లో ఇవ్వలేమని యాసంగి సీజన్ లో ఇస్తామని చెప్పినా కూడా యాసంగి సీజన్ లో కూడా రైతు భరోసా ఇవ్వలేక ప్రభుత్వం నానా అవస్థలు పడుతుంది, యాసంగి సీజన్ ప్రారంభం అయినా కూడా క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం ఇస్తామని ఆ నివేదిక ఇంకా ఎందుకు రాలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక 2 లక్షల రుణమాఫీ కూడా ప్రభుత్వం సంపూర్ణంగా చెయ్యలేదు 2 లక్షల పై పడ్డ రుణం ఎంత ఉన్న రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని చెప్పి చివరికి రెండు లక్షల పై అప్పు కలిగిన రైతులు బ్యాంకులో ముందుగా డబ్బు చెల్లించాలని చెప్పడం కూడా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వాసం నమ్మకం కోల్పోయింది. ఈ రెండు పథకాలతో పాటు ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ప్రతినెల 2,500 రూపాయలు ఇస్తామని మహాలక్ష్మి పథకం మాయమైపోయింది, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ కూడా అందడం లేదని గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కింద ఐదు లక్షల రూపాయలు ఒక ఇంటికి ఎప్పుడు ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, అంతేకాక బాలికలకు స్కూటీలు కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకం ఏమైందని ఇటీవల గత సంవత్సరం నుంచి వివాహం చేసుకున్న నవ దంపతులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు కళాశాలలో స్కాలర్షిప్ లతోపాటు ఫీజు రియంబర్మెంట్స్ చెల్లించక కళాశాల మూతపడుతున్నాయని విద్యార్థులు చదువు రోడ్లపై పడిపోయింది, వీటితోపాటు ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలైన వసతులు కూడా ప్రభుత్వం కల్పించలేక పోతుంది, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మరొక నెల రోజుల్లో సంవత్సరం పూర్తి చేసుకుంటుంది, అయినా ఇచ్చిన పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా పథకాలు అమలు కాలేదని ప్రజలంటున్నారు, అందుకే టిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీగా తమ బాధ్యతలను రాష్ట్రంలో నిర్వర్తిస్తూ ప్రజాసంక్షేమం ప్రజల సమస్యలే పరమావధిగా భావించి ప్రభుత్వంపై పోరుబాటతోపాటు రామబాణాలను వదలడానికి సిద్ధమయింది, ఇదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను రకరకాల పేర్లతో కాలయాపన చేస్తూ అమలు చేయకుంటే ప్రజా వ్యతిరేకత తప్పదని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ బిజెపి పార్టీకి చెందిన నాయకులు అంటున్నారు, డిసెంబర్ 2024 లోపు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన మాటలు ఎక్కడ ఉన్నాయని గత ఎన్నికల ముందు రాష్ట్రంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేరు చెప్పి ఇచ్చిన హామీలు గాలికి వదిలిపెట్టింది ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఈ హామీలకు పూర్తి బాధ్యత రాహుల్ గాంధీ సోనియా గాంధీ తీసుకుంటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి బహిరంగ సభలో ప్రకటించారు, ఇప్పుడు ప్రజల ప్రశ్నలకు ప్రభుత్వ సమాధానం చెప్పవలసిన సమయం ఆసన్నమైంది, ఎప్పుడు ఎన్నికలు జరిగినా స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికలు, కో-ఆపరేటివ్ సింగల్ విండో ఎన్నికలు ఈ ప్రభుత్వానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు, మొత్తమ్మీద ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఆ పార్టీలోని శాసనసభ్యులు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో పెద్ద మొత్తంలో భారీ బహిరంగ సభలు ఏర్పాటుచేసి ఈ సమావేశాలకు రైతులు, మహిళలను, నిరుద్యోగులను కార్మికులను, తరలించి తమ సత్తా చాటుకోవడానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగం సిద్ధం చేసుకున్నారు. ఏమి జరుగుతుందో రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజా తీర్పు కోసం వేచి చూడాలి, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు భరోసా పథకం తో పాటు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను డిసెంబర్ లోగా భర్తీ చేయాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు, మహిళలు 2500 రూపాయలు తో పాటు ఆసరా పెన్షన్లు 4000 వికలాంగుల పెన్షన్లు 6000 ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు, ఈ విధంగా ప్రతి హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలంటే మరో మూడు సంవత్సరాల కాలం అయినా కూడా సాధ్యం కాని పరిస్థితి నెలకొన్నది అందుకే ప్రభుత్వాలు ఇప్పటికైనా పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రాజకీయ పార్టీల నాయకులు ప్రజలను మోసం చేసే హామీలను ఇవ్వకుండా ఎన్నికలలో ఉన్నది ఉన్నట్లు ప్రజలకు చెప్పి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని అప్పుడే ప్రజా విశ్వాసం ప్రజా నమ్మకం పొందుతారని లేకపోతే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పే సమయం వస్తుందని పలువురు అంటున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు సరిపోను బస్తాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు,సన్న రకాల ధాన్యం వస్తుందని, తేమశాతాన్ని పరిశీలిస్తున్నారా అని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉందా, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారా, ధాన్యాన్ని సరిగ్గా క్లీనింగ్ చేస్తున్నారా అని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, టెంటు, తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్



వెంకటాపూర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామంలోని పిన్నింటి రవీందర్ రెడ్డి దంపతుల కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సీనియర్ నాయకులు మల్కా రమేష్,మందల రమణారెడ్డి, గడ్డమీది భాస్కర్, నేరళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమము

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై కురుమయ్య


నర్వ, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): నర్వ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీసులు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మండల పోలీసు స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి. అమరవీరులైనటువంటి పోలీసులను ల్ స్మరించుకున్నారు. ఎస్సై కురుమయ్య విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు, విధులు, షీటీమ్స్, సీసీ కెమెరాలపై, బ్లూ కోల్ట్, డయల్ 100,షీ టీం, పోలీస్ శాఖలో ఉపయోగిసస్తున్న ఆయుధాలు, పోలీస్ రికార్డ్స్, పోలీస్ స్టేషన్ పని తీరుపై అవగాహన కల్పించారు.మరియు సైబర్ మోసాలకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ వ్యవస్థ ఎ విధంగా పని చేస్తాయో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు మరియు వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులందరికీ వివరించడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చేసిన విద్యార్థులు అందరూ ఎంతో ఆసక్తిగా ఆయుధాల (వెపన్స్) గురించి తెలుసుకున్నారు. సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్వ ఎస్ఐ కురుమయ్య మాట్లాడుతూ ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన లక్షమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థ లు యువత గంజాయి మత్తు






మాదకద్రవ్యాల దురాలవాట్లకు బానిసలు కాకుండా ఉండడం కోసం ఈ మాదక ద్రవ్యాల పై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఈ ఆంటీ డ్రగ్స్ బ్యూరో ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థుల కు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, శ్రీకాంత్, శంకర్, అనంతరెడ్డి, లేడి కానిస్టేబుల్ దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ



పెబ్బేరు, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలో ఇద్దరు వ్యక్తులకు మండల ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు చెందిన ఎండి ముజీబ్, సన తన్వీర్. అనారోగ్యానికి గురి కావడంతో ఈ విషయాన్ని మండల ఎంఐఎం నాయకులు ఎంఐఎం పార్టీ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓవైసీలు స్పందించి సీఎం చెక్కులు రావడానికి కృషి చేశారు. ఆ చెక్కులను పెబ్బేరు మండల అధ్యక్షులు ఎండి అప్రోచ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉపాధ్యక్షులు జాకీర్ ఎంఐఎం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సెక్రెటరీ అమౌంట్ మస్తాన్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎం పి డి ఓ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 40 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలసి స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో ఆర్ డి ఓ కె సత్యపాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్నా దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సమాచారం అందించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సోమవారం గార్ల మండలం, పుట్టకోటబజార్ కు చెందిన మోతుకూరి స్వరూపారాణి,తాను కొనుగోలు చేసిన ఇంటిని గ్రామపంచాయతీ రికార్డులోకి నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం, బెరివాడ గ్రామానికి చెందిన, బానోతు పద్మ తనకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. నెల్లికుదురు మండలం, శ్రీరామగిరి గ్రామం కు చెందిన, ప్రశాంత్, నరేష్, కృష్ణ, ప్రవీణ్, వాస్తవ్యులు యూపీఎస్సీ స్కూల్ కి ప్రహరీ గోడ నిర్మాణం,మౌలిక వసతులు కల్పించాలని దరఖాస్తు చేశారు. కురవి మండలం, సుదనపల్లి కి చెందిన వై.చంద్రకళ, తనకు గృహజ్యోతి పథకం గ్యాస్ సబ్సిడీ రావడంలేదని పథకం అమలకు దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన, మహమ్మద్ సర్వర్ ఖాన్, ఆసరా పెన్షన్ పథకం ద్వారా నూతన వృద్ధాప్య పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పెద్దవంగర మండలం పోచంపల్లికి చెందిన, కోటగిరి రజిత, తన భర్త ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ చనిపోయారని, ఆ ఉద్యోగం ఇప్పించుటకూ, దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రంకు చెందిన పొనుగంటి విష్ణువర్ధన్, అమీనాపురం గ్రామంలో రేషన్ డీలర్ ను నియమించాలని, అంతర్గత రోడ్ల మరమ్మతులు, రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రతి గ్రామంలో విలేజ్ లీగల్ సెల్ ఏర్పాటు చేయాలనీ, కేసముద్రంలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షణకై బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం, వావిలాల గ్రామంకు చెందిన గోగుల.సోమలింగమ్మ, తనకు బోదకాలు ఉందని పెన్షన్ ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు ( 91) వచ్చాయని, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి,డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఆర్అండ్బి ఈఈ బీమ్లా నాయక్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, డిహెచ్ఓ మరియన్న, జిల్లా మైన్స్ అధికారి వెంకటరమణ, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవాస్ యోజన- జి హౌసింగ్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం హైదరాబాద్ నుండి హౌసింగ్ కార్పొరేషన్ హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది, చైతన్య కుమార్, ఈశ్వరయ్య, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు రెవెన్యూ, (నోడల్ అధికారులు) ఎంపీడీవో లు, గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శు లు, సంబంధిత సిబ్బందితో ప్రధానమంత్రి ఆవాస్ యోజన- జి హౌసింగ్ పథకం పై క్షేత్రస్థాయిలో ఎలా సర్వే నిర్వహించాలి అనే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నోడల్ అధికారి డేవిడ్, సంబధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మాట్లాడుతూ జిల్లాలో క్షేత్రస్థాయిలో ఇండ్లు లేని నిరుపేదల వివరాలను ఎలా సేకరించాలి అనే అంశం, పారదర్శకంగా చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి కి ఒక లాగిన్ ఐడి ఇవ్వడం జరుగుతుందని, వారు చేసిన వివరాల నమోదును ఎంపీడీవో స్థాయిలో రావడం జరుగుతుందని వారు ఆమోదం తెలిపిన తర్వాత జిల్లా నోడల్ అధికారి సర్వే వివరాలను గుర్తిస్తారన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ విధానం ద్వారా జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపీడీవోలు, సురేష్, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల భవనాన్ని మార్చాలని డివైఎఫ్ఐ వినతి



హనుమకొండ, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): శిథిలావస్థలో ఉన్న గురుకుల భవనాన్ని ఇతర భవన్ లోకి మార్చాలని లేదా సొంత భవనాన్ని నిర్మించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. హంటర్ రోడ్ లో నిర్వహించబడుతున్న గురుకుల డిగ్రీ కాలేజ్ అద్దె భవనం చాలా ఏళ్ల క్రితం నిర్మించబడింది కావడం వల్ల, భవనం పెచ్చులు విద్యార్థినిలపై పడడంతో గాయాల పాలయ్యారని, గతంలో సెక్రటరీ భవనం మార్చాలని చెప్పిన, ఆదేశాలను పాటించడం లేదని, వర్షాకాలంలో వరద నీరు భవనంలోకి చేరుకొని, లక్షల రూపాయలు నష్టం జరిగిందని, ప్రతి ఏటా వర్షాకాలంలో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అద్దె భవనం కావడంతో, విద్యార్థినిలకు సరిపడా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పర్మినెంట్ లెక్చరర్స్ ఉన్న, ల్యాబ్స్ నిర్వహించడం లేదని, ల్యాబ్ పరికరాలను బయటకు తీయకుండా బీరువా లో దాచి పెడుతున్నారని, విద్యార్థినిలకు ప్రాక్టికల్ జరగకపోవడం వల్ల నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలని, అద్దె భవనం నుంచి మార్చాలని విద్యార్థులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007 మరియు నిబంధనలు 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయో వృద్ధుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేస్తూ జిల్లాలో వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం సమర్ధ అమలుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 2007లో ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. వయో వృద్ధుల సమస్యల పరిష్కారార్ధం జిల్లా యంత్రాగం విశేష కృషి చేసి వారికి చేదోడు వాదోడుగా నిలవాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండేలా సీనియర్ సిటిజన్స్ చట్టంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త శ్యామ్ చట్టం, భిన్నమైన వృద్ధుల సమస్యలను సెక్షన్స్ ప్రకారం అమలు పై పూర్తి అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి , జడ్పీ సీఈఓ రాంరెడ్డి, సంబంధిత విభాగాల జిల్లా అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సిబ్బంది, జిల్లా సీనియర్ సిటిజన్స్ కమిటీ మెంబెర్స్, జిల్లాలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మై భారత్ ఆధ్వర్యంలో యువతచే రోడ్డు భద్రతపై అవగాహన






వరంగల్ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి మేరా యువ భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర డివైఓ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈరోజు ఏసిపి ట్రాఫిక్ వరంగల్ మరియు వరంగల్ హనుమకొండ కాజిపేట్ డివిజన్స్ యొక్క ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సహకారంతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ మరియు హనుమకొండ చౌరస్తా నుండి వయా పోలీస్ హెడ్ కోటర్స్ నుండి అదాలత్ జంక్షన్ వరకు మేరా యువ భారత్ వాలంటరీ మరియు యూత్ మరియు విద్యార్థిని విద్యార్థులచే ట్రాఫిక్ జంక్షన్ ల దగ్గర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్ ని వారికి తెలియపరుస్తూ వారి యొక్క ప్రాణాలను కాపాడుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్ గారు మరియు నెహ్రూ యువ కేంద్ర ఏ సిటీ దేవీలాల్ గారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ఈసం నారాయణ గారు మరియు ఎక్స్ ఎన్ వై వి వెల్దండ సురేష్ గారు మరియు మేరా యువ భారత్ వాలంటీర్లు ఈ యొక్క ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది. ఈ వార్షికోత్సవాలు ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు కొనసాగున్నాయి. ఇందులో భాగంగా రేపు నగరంలోని మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం మరియు ఎల్లుండి ఆసుపత్రుల పరిసరాల్లో రోగులకు సహాయపడుట వంటి కార్యక్రమాలు జరగనున్నాయని మై భారత జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న బజార్ లో నివాసం ఉంటున్న ముగ్ధంపురం చంద్ర సేన s/o రత్నయ్య ఇంటి నెంబర్ 6-3-73 గల బిల్డింగ్ షాపు తన నాన్నగారైన మొగ్ధంపురం రత్తయ్య గారి పేరున పట్టా ఉన్నదని, మా నాన్నగారికి ముగ్గురి సంతానం, మా తమ్ముళ్ళు ఇద్దరు అనగా ముక్తాపురం వేణు మరియు ముగ్ధంపురం రవి చనిపోవడం జరిగిందని, వారసుడు గా నేను ఒక్కడినే ఉన్నానని అట్టి బిల్డింగ్ కు ముగ్ధంపురం శోభారాణి సర్వేనెంబర్ 143లో 102 చదరపు గజాల స్థలంలో ఉన్న బిల్డింగుకు అక్రమంగా తన పేరు మీదకు మార్చుకున్నందున కు ఏ పత్రాల ఆధారంగా క్రమబద్ధీకరించారో వాటి యొక్క పూర్తి వివరాలు తెలియజేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. పినపాక మండలం ఏడుల్లబయ్యారం గ్రామంలో నివాసం ఉంటున్న జక్కుల వెంకటేశ్వరరావు 1986వ సంవత్సరంలో గోదావరి వరదల వలన ఇల్లు మునిగిపోయిందని, దానికి గాను ప్రభుత్వం వారు 1987 లో భూపాలపట్నం గ్రామంలో 15 సెంట్లు భూమిని ఇచ్చినారని,ప్రభుత్వం వారు అటవీ శాఖ కార్యాలయం కొరకు కావాలని అడిగారు అని,దానికి బదులుగా పినపాక మండలం ఎల్ సి రెడ్డి పల్లి గ్రామంలో 1992లో సర్వేనెంబర్ 15/1 మూడు ఎకరాల భూమిని ఇచ్చి ఉన్నారు అని దానిని ఇప్పుడు అటవీ శాఖ వారు స్వాధీన పరుచుకున్నారని, అది ఏమిటి అని అడిగితే మాకు పైనుంచి ఆర్డర్స్ వచ్చాయని తెలిపారు అని మా భూమిని మాకు అప్పజెప్పి విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పినపాక తాసిల్దార్ కు ఎండర్స్ చేయడం జరిగింది. దుమ్ముగూడెం మండలం మంగు వాయి బాడువా గ్రామంలో నివాసం ఉంటున్న పోడియం సురేష్ ది. 27-08-2024 న షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, ఆర్థికంగా ఇంటి మనానికి భరోసా కల్పించాలని చేసిన దరఖాస్తులను పరిశీలించి హౌసింగ్ డిపార్ట్మెంట్ ఐటీడీఏకు ఎండార్స్ చేయడం జరిగింది. అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామంలో నివాసం ఉంటున్న గుగులోతు వెంకటమంగా w/o దుర్గయ్య తనకు అనారోగ్య కారణం వలన నెలనెలా రక్తం ఎక్కించుకోవలసి ఉన్నదని, దీనికి తోడు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందువలన పింఛన్ ఇప్పించవలనని చేసిన దరఖాస్తును పరిశీలించి డిఆర్డిఓ కు ఎండార్స్ చేయడం జరిగింది. గుండాల మండలం కాంచనపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వికలాంగురాలైన కుంజ శైలజ ఇంటర్ వరకు చదువుకున్నానని, తాను స్వయం శక్తితో ఎదగాలనుకుంటున్నాను అని దానికి గాను గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి ఈడీఎంకు ఎండార్స్ చేయడం జరిగింది. మణుగూరు, రాజీవ్ గాంధీ నగర్ లో నివాసముంటున్న ఇట్లా పుష్ప కుమారి w/o నవీన్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర వివరాలతో సర్వే జరగాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ తదితర అంశాల కు సంబందించిన వివరాలను సేకరించేందుకు జిల్లా లో కసరత్తు పూర్తి అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబందించి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేను అధికారులు సమర్ధవంతం గా నిర్వహించాలన్నారు. ఈ సర్వే కోసం ప్రతీ 150 కుటుంబాలకు ఒక ఎన్యూవేరేటర్, డేటా ఆపరేటర్ ను నియమించామన్నారు. అలాగే 10 మంది ఎన్యూమేరేటర్ లకు ఒక సూపరవైజర్, ప్రతీ మండలానికి 4 నోడల్ అధికారులు ఉంటారని మండల నోడల్ అధికారులను మానటరింగ్ చేసేందుకు జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించామన్నారు. ప్రభుత్వం నిర్దేశించే ప్రశ్నావళి ( ఫామ్ )కి అనుగుణంగా ప్రతీ కుటుంబ సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ తదితర అంశాల కు సంబందించిన పూర్తి వివరాలను ఫార్మాట్ లో పొందుపరచాలన్నారు. ఎన్యూమరేటర్, డేటా ఆపరేటర్ లు తీసుకున్న వివరాలను నోడల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఎలాంటి పొరపాటు లు లేకుండా సర్వే వివరాలు నమోదు అవుతున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించే గడువు లోగ సర్వే పూర్తి అయ్యేలా ఎన్యూమారేటర్ లు, డేటా ఆపరేటర్ లు తగు శిక్షణ తీసుకోని సిద్ధం గా ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు సుహాసిని, సుశీల, ఆర్డివో లు కొమురయ్య, వెంకన్న, కలెక్టరేట్ AO మన్సురి, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకి ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈనాటి గ్రీవెన్స్ లో మొత్తం 38 దరఖాస్తు లు వచ్చాయి

**అందులో కొన్నింటి వివరాలు**


1)పాలకుర్తి మండలం లోని వల్మిడి గ్రామ మత్స్య కార్మిక కుటుంబానికి చెందిన గంట కవిత తన భర్త ప్రభాకర్ ప్రమాదవశాత్తూ మరణించాడని తన భర్త వల్మిడిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాడనీ, తన కుటుంబ పోషణ భారంగా మారడంతో ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించి, అదే సహకార సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

2) రాజవరం గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన బైరగోని రాజేశ్వరి తన భర్త లక్ష్మయ్య 2020 వ సంవత్సరంలో మరణించాడని తనకి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు.

3) శాతపురం గ్రామం పాలకుర్తి మండలానికి చెందిన బైరెల్లి శ్రీను తన కుమార్తె లాస్య కి సాంఘిక సంక్షేమ హాస్టల్ పాలకుర్తి లో 7వ తరగతి చదవడానికి సీటు ఇప్పించాలని కలెక్టర్ కి కోరారు.

4) వంగాలపల్లి గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన వీరవరం రాజిరెడ్డి బిల్డింగ్ పర్మిషన్ %ూదీూాూూా% ( తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం) కొరకు అప్లై చేసుకున్నారు. దానిని పరిశీలించి పర్మిషన్ ఇప్పించ వలసిందిగా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్ డి ఓ లు వెంకన్న, కొమురయ్య, కలెక్టరెట్ %ూూ% మన్సూరి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక సర్వేలో పొరపాట్లుకు లేకుండా నమోదుచేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సామాజిక మరియు ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే, ధాన్యం కొనుగోళ్లు, నవంబర్ 2వ తేదీన రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు హన్మకొండలో నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేయాలని తెలిపారు. మంగళవారం ఉదయం.9.30 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనరులతో శిక్షణా కార్యక్రమం ఉంటుందని, తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే లో పాల్గొననున్న ఎన్యూమరేటర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 933 బ్లాకులు ఏర్పాటు చేశామని ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్, సభ్యులు అన్ని వర్గాల సమగ్ర సమాచార సేకరణ ప్రక్రియపై నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై ప్రజలు కుల సంఘాల నాయకులు, మేధావులు, సంచార జాతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న బిసి సంక్షేమ అధికారి కార్యాలయంలో విజ్ఞాపనలు అంద చేయాలని తెలిపారు. బీసీ కమిషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు, సూచనలు సేకరించబడుతున్నాయని, కమిషన్, సభ్యులు ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటిపై వివరణాత్మక నివేదికను రూపొందించనున్నారని తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు మండల, గ్రామ స్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో కొనుగోలుకు సన్నదంగా ఉండాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించిందని, ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో మంగీలాల్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ అవినాష్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితంగా దీపావళి పండుగ జరుపుకునేలా చర్యలు

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునే లాగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా అధికారులతో దీపావళి టపాసుల షాపులు ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు మరియు జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31న జరుపుకునే దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. పోలీస్,మున్సిపల్, రెవెన్యూ మరియు పంచాయతీ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటు కు అనుమతుల మంజూరు లో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ ల అనుమతులు కచ్చితంగా ఉండాలన్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బాణాసంచా దుకాణాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బాణాసంచా దుకాణాలు నిర్వహిస్తే విక్రయదారుడుపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాపులు పేలుడు రహిత అయి ఉండాలన్నారు. షాపుకు షాపుకు కనీసం మూడు మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపులు ఏర్పాటు ఉండరాదు అన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిగా పెట్టాలన్నారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ కు తగు చర్యలు చేపట్టాలన్నారు. మైదానంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఇసుక,వాటర్ ట్యాంకులు, ఫైరింజన్లు అందుబాటులో ఉ ంచాలన్నారు. విద్యుత్ శాఖ వారు షాపులో నిర్వహిస్తున్న వారికి తాత్కాలిక మీటర్లు అందజేయాలని, ఏ విధంగా అతుకుల వైర్లు మరియు లూస్ కనెక్షన్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ వారు హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని దీపావళి పండుగ రోజు స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్,కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్, , కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్ , మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీ చేయని బి.ఆర్.ఎస్

**- అన్నదాతలకు అధైర్యం వద్దు.. అందరికీ రుణమాఫీ అందుతుంది**

**-బిఆర్ఎస్ మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరు**

**- చెయ్యని రుణమాఫీ పై నిరసన చేయడం సిగ్గుచేటు**

**- జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి**



ఆత్మకూర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని బి.ఆర్.ఎస్ నాయకులు కొందరు నేడు రైతుల పక్షాన ముసలి కన్నీరు కారుస్తూ నిరసనలు సిగ్గుచేటు అని వనపర్తి జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటూ ఏడు లక్షల 12 వేల కోట్లు అప్పుచేసి జేబులు నింపుకున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన అన్నారు. మీది మాటల ప్రభుత్వం అయితే మాది చేత ప్రభుత్వమని చెప్పింది చేస్తాం మీలా తిమ్మిని బొమ్మి చేయడం కల్లబొల్లి కబుర్లు చెప్పడం మాకు రాదు గత 15లు కాలంలో ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 7600 కోట్లు చెల్లించిన మమ్ములను విమర్శించేది అని నిలదీశారు.పచ్చి రొట్టె విత్తనాల సబ్సిడీ కూడా చెల్లించక చేతులెత్తేస్తే మా ప్రభుత్వం గత బకాయిలు అన్ని చెల్లించామని పంట నష్టం జరిగితే నష్టపరిహారం సంగతి అటునుంచి కనీసం రైతులను పరామర్శించని అర్భకులు మీరు అని మండిపడ్డారు. 10 నెలల ప్రజా పరిపాలనలో రైతులకు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని డిసెంబర్ 9వ తేదీ వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానీ రైతులు అందరికీ రుణమాఫీ జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో వ్యవసాయానికి 72,000 6509 కోట్ల బడ్జెట్ కేటాయించి రికార్డు స్థాయిలో కేటాయింపులు చేశారని సన్నబడ్లకు కింటాలు 500 రూపాయల బోనస్ భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12 వేల సహాయం చేస్తామని సందర్భంగా వారు అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సాగు చేయని భూములకు కూడా రైతుబంధు ఇచ్చి 25 వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. మీ పదేళ్ల పాలనకు మా ప్రజా ప్రభుత్వమైన ఏడాది పాలనకు ఎక్కడైనా చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తెలంగాణ రైతులు మిమ్మల్ని ఇప్పటికే తిరస్కరించాలని ఇకనైనా వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సలహాలు సూచనలు చేస్తే రైతంగం రక్షిస్తుందని లేదంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదని తెలియజేశారు. ఇట్టి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మని వర్ధన్ రెడ్డి, గణేష్, మహమ్మద్ రఫీక్, నాగేశ్వర్, కాజా, వంశీ, వెంకటరామిరెడ్డి, నాగేశ్వర్రెడ్డి, రవికుమార్ రెడ్డి, కొండన్న, ఖానాపురం లక్ష్మన్న, చికెన్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారికి సత్వర పరిష్కారాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా సమస్యల విజ్ఞానలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆత్మీయంగా మాట్లాడుతూ, మీ పేరేంటి, ఏ మండలం, సమస్య ఏంటి చెప్పండి అంటూ ప్రాథమిక వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా స్వీకరించి, వాటికి తగిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

**ప్రజావాణిలో వచ్చిన సమస్యల దరఖాస్తులు కొన్ని**

కాటారం గ్రామం, మండలానికి చెందిన పయ్యావుల పర్వతాలు తనకు 30 గేదెలు ఉన్నాయని వాటి సంరక్షణకు ఉపాధి హామీ పథకం కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నానని, ఏపీఓ అంచనాలు తయారుచేసి పిడి కార్యాలయానికి పంపించారని ఇంతవరకు మంజూరు కాలేదని కావున తనకు ఉపాధి హామీ పథకంలో కాటిల్ షెల్టర్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డీఓకు ఎండార్స్మెంట్ చేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సెక్యూరిటి, పేషేంట్ కేర్ మరియు శానిటేషన్ సిబ్బంది రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదని, నెల వేతనం 15 వేలు కాగా 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ కటింగ్స్ గురించి అడిగితే సరియైన సమాధానం ఇవ్వడం లేదని, గత రెండు సంవత్సరాలు నుండి ఒకటే యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ఐడి కార్డ్స్ ఇవ్వడం లేదని, యూనిఫామ్ కొరకు తమ నుండి 4200 వసూలు చేసి ఒకటే ఇచ్చారని క్రమం తప్పక ప్రతి నెల వేతనాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఎండార్స్మెంట్ చేశారు. మహదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి బుచ్చయ్య 2023 సంవత్సరం వరకు గ్రామ రెవెన్యూ సహాయకులుగా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించానని వీఆర్వోలకు పదోన్నతులు కల్పనలో భాగంగా తనకు చైన్ మెన్ పదోన్నతి కల్పిస్తూ ఆర్డిఓ కార్యాలయం భూపాలపల్లి నియమించారని తాను దివ్యాన్గుడనని, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధురాలైన తల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నదని, తన ఆరోగ్య సంరక్షణ బాధ్యత తనపై ఉందని 50 కిలోమీటర్ల దూరం నుంచి రావడం, పోవడం చాలా ఇబ్బందిగా ఉందని తన పరిస్థితిని పరిశీలించి మహాదేవపూర్ లేదా పలిమేల తహసీల్దార్ కార్యాలయమునకు డిప్యూటేషన్ కానీ బదిలీ కానీ చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగ చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఏఓకు ఎండార్స్మెంట్ చేశారు. తాడిచర్ల గ్రామానికి చెందిన సోనా మరికొందరు తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో 2010లో 49 ఇండ్లు తీసుకున్నదని అట్టివారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గత రెండు సంవత్సరాల క్రితం పరిహారం ఇచ్చారని కానీ మైనర్ మరియు మేజర్ పిల్లలకు పరిహారం ఇంకనూ ఇవ్వలేదని కావున నష్టపరిహారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం కాటారం సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలి

**మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా**



అమరచింత, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని 1,2,4,6,7 వార్డుల్లో నెలకొన్న అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మునిసిపాలిటీ ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఎక్కడి సమస్యలు అక్కడనే అపరిస్కృతంగా ఉన్నాయని ఆరోపించారు. చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. 3,4,7వ వార్డుల్లో మిలికిపోయిన సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. 4వ వార్డులో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని తహసిల్దార్ కార్యాలయం నుండి కుమ్మరి గేరి వరకు నిరుపయోగంగా ఉన్న కాలువను మరమ్మతులు చేసి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రమాదకరంగా మారిన 11, కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇనుప స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలని ఎప్పటికప్పుడు డ్రైనేజీలోని చెత్తను తీయాలని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నూరుల్ నజీబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం రవీందర్ శ్యాంసుందర్ లక్ష్మీనారాయణ సౌలు ఎర్రన్న తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



వనపర్తి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం 08 ఫిర్యాదులు 4, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 4, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి. అని జిల్లా పోలీస్ కార్యాలయం పి.ఆర్.ఓ తెలిపారు

# రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది టీఆర్ఎస్

**– 7 లక్షల కోట్లు అప్పుచేసి మళ్లీ నీతి మాటలు**

**– మార్కెట్ కమిటీ చైర్మన్ విమర్శ**



వనపర్తి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలపాటు నీళ్లు నిధులు నియామకాల పేరుతో మాయ మాటలు చెప్పి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన టిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజలకు నీతి మాటలు చెప్పే అర్హత హక్కు లేదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈనెల 29న వనపర్తిలో టిఆర్ఎస్ నిర్వహించే రైతు సదస్సు ఎవరికోసం అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో భ్రష్టు పట్టించిన టిఆర్ఎస్ పార్టీని ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు బొందపెట్టిన సంగతి గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. కుటుంబ పాలన పేరుతో పది సంవత్సరాలపాటు గడీల పాలనతో విసుకు చెందిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన సంగతి గుర్తు పెట్టుకోవాలని ఆయన అన్నారు, గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఆరోపణలు చేయడంలో సిగ్గుచేటని రెండు లక్షల రూపాయల రుణమాఫీని సంపూర్ణంగా చేయడం జరిగిందని మిగిలిపోయిన కొంతమందికి కూడా రుణమాఫీ పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 7500 చెల్లించడానికి కాంగ్రెస్ పార్టీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, టిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పు వలనే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందికి గురవుతుందని ఈ విషయం రాష్ట్ర ప్రజలకు అంతా బాగా తెలుసు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయటపెట్టిన సంగతి గుర్తు చేశారు, ముఖ్యమంత్రిగా రాష్ట్ర ఖజానాలో మిగులు నిధులు లేక లోటు బడ్జెట్ తో సంతకం చేసి బాధ్యతలు తీసుకున్న విషయాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికాకముందే టిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలు ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ప్రజలు ఎప్పుడు కూడా టిఆర్ఎస్ పార్టీని నమ్మరని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా పది సంవత్సరాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వనపర్తిలో నిర్వహించే సభకు ప్రజలు రైతులు వచ్చే పరిస్థితి లేదని కేవలం మొక్కుబడిగా టిఆర్ఎస్ పార్టీ సభలు నిర్వహించి డబ్బా కొట్టుకోవడానికి నిర్వహిస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆత్మకూరులో రాస్తారోకో**




ఆత్మకూర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): పెండింగ్లో ఉన్న ఫీజు 7,500 కోట్ల రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆత్మకూర్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంని గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఏబీవీపీ కన్వీనర్ అర్జున్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతనంగా ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసన్తా పేద విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని దుర్భారస్థితిలో మన తెలంగాణ రాష్ట్రం ఉందని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను పీజు రియంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా విద్యార్థులకు స్కాలర్షిప్ ను వెంటనే వృధా చేయాలని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ఉండాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ఎం.రాజేష్, సందీప్, అనిల్, మనీ, జగునా, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల సదరం క్యాంపుల షెడ్యూలు విడుదల

ములుగు జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఆసుపత్రి ములుగులో డా. పి. జగదీశ్వర్, డీసీహెచ్ఎస్ దివ్యాంగుల సదరం క్యాంపుల నిర్వహించడానికి మూడు నెలల షెడ్యూలు విడుదల చేశారు. సదరం క్యాంపుల షెడ్యూల్ తేదీలు మరియు విభాగాలు క్రింది విధంగా ఉన్నవి. ములుగు జిల్లాలోని కొత్తగా సదరం ధ్రువీకరణ పత్రం పొందాలనుకున్నవారు మరియు గడువు ముగిసిన సదరం ధ్రువీకరణ పత్రం పునరుద్ధించుకోవాలనుకునేవారు వారి యొక్క ఆధార్ కార్డు తీసుకుని దగ్గర్లోని మీ సేవ కేంద్రంకి వెళ్లి రూ.35/- చెల్లించి దివ్యాంగుల స్లాట్ బుకింగ్ చేసుకుని మీ సేవ వారు ఇచ్చిన రసీదు మరియు సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకొని సదరం క్యాంపు హాజరుకమ్మని తెలిపిన రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా ఆసుపత్రి ములుగుకు రాగలరు. వైద్య నిపుణుల ద్వారా అంతిమ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుంది.

క్రమ సంఖ్య దివ్యాంగుల రకం సదరం క్యాంపుల షెడ్యూల్ తేదీ

కొత్తగా నమోదు చేసుకునే వారి సంఖ్య

రెన్యువల్ చేసుకునే వారి సంఖ్య

మొత్తం సంఖ్య 1, శారీరక వికలాంగులు 05.11.2024, 15, 15, 30, వినికిడి లోపం మరియు మూగ 15, 15, 30, 2 శారీరక వికలాంగులు 12.11.2024, 15, 15, 30, వినికిడి లోపం మరియు మూగ, 15, 15, 30, 3, శారీరక వికలాంగులు 19.11.2024, 15, 15, 30 కంటి చూపు, 15, 15, 30, 4, శారీరక వికలాంగులు, 26.11.2024, 15, 15, 30, బుద్ధి మాధ్యత మరియు మానసిక రుగ్మత, 15, 15, 30, 5

శారీరక వికలాంగులు 03.12.2024, 15, 15, 30, 6

శారీరక వికలాంగులు 10.12.2024, 15, 15, 30, 7

శారీరక వికలాంగులు 17.12.2024, 15, 15, 30, 8

శారీరక వికలాంగులు 31.12.2024, 15, 15, 30

వినికిడి లోపం మరియు మూగ, 15, 15, 30, 9 శారీరక వికలాంగులు

08.01.2025, 15, 15, 30

కంటి చూపు 15, 15 30, 10


శారీరక వికలాంగులు 15.01.2025, 15, 15, 30

బుద్ధి మాధ్యత మరియు మానసిక రుగ్మత 15, 15, 30 సదరం క్యాంపుకు హాజరయ్యేటప్పుడు దివ్యాంగులు తీసుకురావాల్సిన పత్రములు:

1) ఆధార్ కార్డు జిరాక్స్
2) పాస్ ఫోర్ట్ సైజు ఫోటో (1)
3) Temporary Certificate (ఉన్నవారు మాత్రమే)
4) మెడికల్ రిపోర్ట్స్ మరియు అన్ని రకాలైన మెడికల్ డాక్యుమెంట్స్

గమనిక: మీ సేవలో ప్రతిరోజు దివ్యాంగుల స్లాట్ బుక్ చేసుకునే అవకాశము కలదు.

# తెలంగాణ దశాబ్ది సంపద వనాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య






హనుమకొండ జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ దశాబ్ది సంపద వనంలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ శివారులో ఉన్న తెలంగాణ దశాబ్ది సంపద వనాన్ని కలెక్టర్ పరిశీలించారు. తెలంగాణ దశాబ్ది సంపద వన కేంద్రంలో ఎన్ని మొక్కలను పెంచుతున్నారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు అందిస్తున్న నీటి సౌకర్యాన్ని గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మొక్కలకు సరిపోను నీళ్లను అందించే సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగ పద్మజ, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదు

**– ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదు..**

**– దుండిగల్ లో అసైన్డ్ భూముల ఆందోళన..**

**– అండగా నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్.**

**అధికారులపై ఫైర్**

**తాత జాగీరు కాదంటూ ముఖ్యమంత్రికి హెచ్చరిక**

**– ఇలా చేసే కేసీఆర్ నాశనమెందన్న ఈటల**

**నేనున్నా అంటూ రైతులకు భరోసా..**



మేడ్చల్ మల్కాజిగిరి: అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దుండిగల్ లో అసైన్డ్ భూముల లబ్దిదారులు నేడు ఆందోళన చేపట్టారు.వారికి అండగా నిలిచిన ఎంపీ ఈటల రాజేందర్ అధికారులపై ఫైర్ ఐనారు. అసైన్డ్ భూములు తాత జాగీరు కాదంటూ ముఖ్యమంత్రికి హెచ్చరించారు.ఇలా చేసే కేసీఆర్ నాశనమైన్దన్నారు.నేనున్నా అంటూ రైతులకు భరోసా ఇచ్చారు. కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453, 454 లలో ఉన్న లవాని పట్ట 450 ఎకరాల భూమిలో కొంత భూమిలో డబల్ బెడ్లు నిర్మించారు. మిగతా 410 ఎకరాల్లో ఉన్న రైతులకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సర్వే నంబర్లలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 600 మందికి 60 గజాల ఇందిరమ్మ పట్టాలు కూడా ఇచ్చారన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఈ భూమికి పట్టాలు ఇప్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ కూడా ఇచ్చారనీ.. ఇప్పుడు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారనీ.. తెలియడంతో అక్కడికి వెళ్ళిన ఎంపీ ఈటల రాజేందర్..రైతులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... ఈ భూముల్లో 40 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ భూముల్ని ఇష్టం వచ్చినట్టు తీసుకోవచ్చని అధికారులు మాట్లాడుతున్నారు.. ఏమనుకుంటున్నారు ? కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలానే చేసి నాశనం అయ్యింది. అసైన్డ్ భూములను ఇష్టం వచ్చినట్లు లాక్కొనే అధికారం ఎవరికి లేదు. రింగ్ రోడ్డు అప్పుడు కూడా ఇలానే అసైన్మెంట్ భూములను రూపాయి ఇవ్వకుండా గుంజుకుంటుంటే రాజశేఖర్ రెడ్డితో కొట్లాడినం. పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు కూడా నష్టపరిహారం ఇచ్చేవరకు వదిలిపెట్టలేదు.ప్రభుత్వానికి అవసరమైతే అదికూడా ప్రజలకోసం అయితే నష్టపరిహారం ఇచ్చి తీసుకోవాలన్నారు..

## తెలంగాణలో డ్రగ్స్ కల్చర్ నిర్మూలనకు కృషి : శివసేన రెడ్డి



వనపర్తి జిల్లా, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో డ్రగ్స్ కల్చర్ నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వనపర్తి జిల్లా వాసి శివసేనా రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గడచిన పది సంవత్సరాల్లో డ్రగ్స్ కల్చర్ బాగా పెరిగిందని ఆరోపించారు. యువకులను మత్తు పదార్థాలకు బానిస చేశారని ఆయన ఆరోపించారు.

# యువత డ్రగ్స్ కు బానిస కావద్దు

**– ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**



ఆత్మకూర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణను డ్రగ్సు రహిత రాష్ట్రంగా మలచడానికి ప్రభుత్వంలోని అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో దేశంలోనే మొట్టమొదటి సారిగా అతిపెద్ద అవగాహన సదస్సును మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య గౌడ్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఏ.కురుమూర్తి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యువత డ్రగ్స్ కు బానిస కావద్దని ఇది ఒక నిరంతర ప్రక్రియని డ్రగ్స్ మహమ్మరిని రాష్ట్రం నుండి తరిమికొట్టడం మరియు డ్రగ్స్ బారిన పడిన ఆఖరి వ్యక్తికి కూడా డ్రగ్స్ నుండి విముక్తి కలిగించే వరకు ఈ ప్రక్రియను కొనసాగించాలని డ్రగ్స్ రహిత తెలంగాణ అని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే వెంటనే 1908 హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థుల చేత డ్రగ్సు నియంత్రణ పోస్టర్ను మరియు ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాగ్యవర్ధన్ రెడ్డి,టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భాగవతంలోని ప్రతి అంశము మోక్షప్రదమే..

**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి**

హైదరాబాద్: చదువుల తల్లి మాతృమూర్తి పులిగడ్డ విజయలక్ష్మి సాహిత్యంలో భాగవతంతో పునీతమైన దని వారి పాండిత్యం సంస్కారం ఆదర్శప్రాయమైందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి అన్నారు సాహితి జిగీష ఆధ్వర్యంలో సాహిత్య జిగీష్ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి సాహస పూర్ణ చంద్ర దర్శన ఉత్సవం కల లలిత కళావేదిక లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ మహా భాగవతం భక్తిత అంశంపై ప్రహల్లాద చరిత్ర గూర్చి సాహితి ప్రభాస ఎం.దత్తాత్రేయ శర్మ, శ్రీకృష్ణ కుచేలా గురించి ఆచార్య టి.పతంజలి, గజేంద్రమోక్షం గురించి ఆచార్య పీవీ ఉమాశశి ప్రసంగించారు .అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి దూరదర్శన్ పూర్వ నిర్వహణ అధికారి డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి పులిగడ్డ విజయలక్ష్మిని ఘనంగా సత్కరించారు. అనంతరం రమణాచారి ప్రసంగిస్తూ విజయలక్ష్మి కుటుంబ సభ్యులు సాహస పూర్ణచంద్ర దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించడవే కాక మహాభారతంలోని మహో వ్యాఖ్యలు గ్రంధాన్ని ఆవిస్కరింప జేసుకోవడం ఉదాత్త విషయమని కొనియాడారు .ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ పులిగడ్డని ఆట సంస్కారం సాహితీజిగీష వేలకత్తలేనిదన్నారు.ప్రసంగ కర్తలు ఏం దత్తాత్రేయ శర్మ ,ఆచార్య టి.పతంజలి ఆచార్య పి ఉమా శశి భాగవతం శిష్టతలను సోదారణంగా సరళ సుందరంగా వ్యాఖ్యానించారు అనంతరం ప్రసంగకర్తాలను అతిథులు ఘనంగా సత్కరించారు డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి స్పందన ప్రసంగం చేశారు. సభా కార్యక్రమానికి ముందు మల్లారం సిస్టర్స్ కొండపర్తి అంజలి, అక్షర ఆలపించిన ఆధ్యాత్మిక గీతాలు అమితంగా అలరించాయి. కవి శ్రీ రగుశ్రీ సారధ్యంలో సాహితీ జిగీశ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రా రావు, కార్యదర్శి డాక్టర్ లలిత వాణి సభ సమన్వయం గావించారు

# ధర్మగ్రహ దీక్ష కరపత్రాలు విడుదల చేసిన తహసిల్దార్

**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**



ఆత్మకూర్, అక్టోబర్ 28 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్షలో భాగంగా తెలంగాణ రాష్ట్ర తపస్ శాఖ వారి పిలుపు మేరకు వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల తపస్ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ చాంద్ పాషా కు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష కరపత్రాలను తాసిల్దార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా బాధ్యులు విజయభాస్కర్ రెడ్డి, కృష్ణ లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఎపిఆర్సి, జిపిఎఫ్ లు మెడికల్ బిల్లులుసరెండర్ బిల్లులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ బిల్లులు మొదలైన ఏరియాస్ బిల్లులు ఈ కుబేరు ద్వారా రావలసిన అనేక పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా తపస్ శాఖ బాధ్యులు వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్, మల్లేష్ యాదవ్, మండల అధ్యక్ష కార్యదర్శులు ఒగ్గు ఉమశంకర్, టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర లోన్ రూ. 20 లక్షలకు పెంపు

హైదరాబాద్: వ్యాపారం కోసం పెట్టుబడి లేనివారికి చూయూత ఇవ్వాలన్న లక్ష్యంతో కేంద్రం ముద్ర పథకం ప్రారంభించింది. దీనిద్వారా రుణాలు అందిస్తోంది. ముద్ర రుణాలతో చాలా మంది వ్యాపారాలు విస్తరించుకుంటున్నారు. ఉపాధి పొందుతున్నారు. మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం ముద్ర రుణాలు సత్ఫలితాలు ఇస్తున్నట్లు గుర్తించింది. దీంతో రుణాల పరిమితిని క్రమంగా పెంచుతూ వస్తోంది. మొదట ముద్ర రుణ పరిమితి రూ.5 లక్షలు ఉంది. తర్వాత దానిని రూ.10 లక్షలకు పెంచింది. తాజాగా రుణ పరిమితిని మరోమారు రెట్టింపు చేసింది. రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచింది. ఇది రాబోయే వ్యవస్థాపకులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఇప్పటి వరకు తరుణ్ కేటగిరీ కింద రూ.10 లక్షల వరకు రుణాలు తీసుకుని తిరిగి చెల్లించిన వారికే రుణ పరిమితి రూ.20 లక్షలకు పెంచారు. అంటే ముద్ర లోన్ కింద రూ.20 లక్షల లోన్ తీసుకోవచ్చు. అంతేకాకుండా రూ.20 లక్షల వరకు ఉన్న పీఎంఎవై లోన్ హామీ కవరేజ్.. మైక్రో యూనిట్ల కోసం క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ కింద అందించనున్నారు.ప్రధాన మంత్రి ముద్ర యోజన అనేది కార్పొరేట్, వ్యవసాయేతర చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు రుణాలు అందిండం కోసం 20215లో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ రుణాలను పీఎంఎవై కింద ముద్ర రుణాలుగా వర్గీకరించారు. ఈ రుణాలు మెంబర్ లెండింగ్ ఇనిస్టిట్యూషన్లు అందిస్తారు. బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్లు అందుబాటులో ఉంటాయి ఇవన్నీ రుణం మంజూరు చేస్తాయి.ఇక పెద్ద పరిశ్రమలు అయిన పౌల్ట్రీ, డైరీ, తేనెటీగల పెంపకం మొదలైన వ్యవసాయ అనుబంధ పరిశ్రమలతోపాటు తయారీ వ్యాపారం వంటివాటికి పీఎంఎవై కింద రుణాలు అందిస్తారు.

# డాలర్ డ్రీమ్స్ లో మిడిల్ క్లాసులు

హైదరాబాద్: ఒకప్పుడు అమెరికాలో చదువు అనేది కేవలం సంపన్నులకే సాధ్యమయ్యేది. కానీ ఇప్పుడు మధ్య తరగతికి కూడా అందుబాటులోకి వచ్చింది. ప్రతిభ ఉండి.. విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వాలతోపాటు, బ్యాంకులు ప్రోత్సాహం అందిస్తున్నాయి. విరివిగా రుణాలు ఇస్తున్నాయి. అమెరికాలో ఉన్నత చదువులు చదవాలని ఇప్పుడు సగటు మధ్య తరగతి విద్యార్థితోపాటు తల్లిదండ్రులు కూడా కోరుకుంటున్నారు. విదేశీ విద్యతో తమ పిల్లలు జీవితంలో స్థిరపడతారని భావిస్తున్నారు. దీంతో కష్టమైనా.. ఇష్టంగా తమ పిల్లలను విదేశాలకు పంపించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక ప్రభుత్వాలు కూడా విదేశీ విద్య కోసం వెళ్లే వారికి ఆర్థిక సహకారం అందిస్తున్నాయి. వివిధ పథకాల ద్వారా ప్రోత్సహిస్తున్నాయి. ఇక బ్యాంకులు కూడా విదేశాలకు వెళ్లే విద్యార్థులకు విరివిగా రుణాలు ఇస్తున్నాయి. ముఖ్యంగా ఐఐటీలు, ఐఐఎంలలో గీపవేశించని వారు విదేశాలలో ఈ ఆకాంక్షను కొనసాగించడానికి గణనీయమైన రుణాలు తీసుకుంటున్నారు. ఇది మంచి అవకాశాలకు మార్గంగా పరిగణించబడుతుంది. అయితే రుణం తీసుకోవడం శీఘ్ర పరిష్కారంలా అనిపించవచ్చు, కానీ ఇది చాలా పెద్ద బాధ్యత. గ్రాడ్యుయేషన్ తర్వాత అమెరికాలో రి ?ంచి ఉద్యోగంలో చేరేందుకు బ్యాంకింగ్ చేస్తూ 30?40 లక్షలు (లేదా అంతకంటే ఎక్కువ) రుణం తీసుకుంటున్న మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వ్యక్తులను నేను సూచిస్తున్నాను. కానీ జాబ్ మార్కెట్ సహకరించకపోతే? మీరు మీ జీవన వ్యయాలకు సరిపోయే ఉద్యోగంతో ముగిస్తే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడం వల్ల కలిగే ఒత్తిడికి గురవుతున్నారు.ప్రస్తుతం విదేశాల్లోనూ ఉద్యోగావకాశాలు తగ్గుతున్నాయి. ఒకప్పటిలా పరిస్థితులు లేవు. ఆర్థికమాంద్యం కారణంగా అవకాశాలు దొరకడం కష్టంగా మారింది. కచ్చితంగా, తాజా గ్రాడ్యుయేట్‌లను నియమించుకునే గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కంపెనీలు ఉన్నాయి. కానీ ప్రవేశించడం చాలా పోటీగా ఉంది. చాలా మంది విద్యార్థులు, గ్రాడ్యుయేషన్ తర్వాత, ఆ భారీ విద్యా రుణాలను క్లియర్ చేయడానికి తగినంత చెల్లించే ఉద్యోగం కోసం కష్టపడతారు. పని గురించి మర్చిపోవద్దు, కానీ హెచ్1బీ వీసా ల్యాండింగ్ లాటరీ. మీరు దానిని పొందకపోతే, మీరు నిస్సందేహంగా ఉంటారు.ఇదిలా ఉంటే హెచ్1బీ వీసా కోసం కూడా కొందరు అడ్డదారి తొక్కుతున్నారు. దీంతో అమెరికా వెళ్లిన తర్వాత ఇబ్బంది పడుతున్నారు. రిజెక్ట్ అయి తిరిగి వస్తున్నారు. దీంతో లక్షల రూపాయలు వృథా అవుతున్నాయి. మీరు ఆర్థికంగా మీకు మద్దతునిచ్చే కుటుంబం నుండి వచ్చినట్లయితే, ప్రమాదం తక్కువగా ఉండవచ్చు. కానీ మీరు భారీ రుణం తీసుకుంటే తర్వాత ఇబ్బంది పడాల్సి ఉంటుంది. యుఎస్‌లో భవిష్యత్తును భద్రపరచడం గురించి కానీ విషయాలు అనుకున్నట్లుగా జరగకపోతే ఆ కల ఒక పీడకలగా మారుతుంది. మంచి ఉద్యోగాలను పొందని లేదా వీసా అడ్డంకులను ఎదుర్కొనే విద్యార్థులు తరచుగా తమను తాము కఠినమైన ప్రదేశంలో కనుగొంటారు. రుణ చెల్లింపులు వారిపై దూసుకుపోతున్నాయి. అదనంగా, గ్రీన్ కార్డ్ పొందడానికి ఒక జీవితకాలం కంటే ఎక్కువ సమయం పడుతుంది. కెరీర్ పరంగా మొత్తం జీవితం మీ నియంత్రణలో లేని అనేక వేరియబుల్స్‌పై ఆధారపడి ఉంటుంది

# 100 రోజులు... 310 అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## 144 ఎకరాల చెరువులకు విముక్తి...

హైదరాబాద్: హైడ్రా.. హండ్రెడ్ డేస్.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ ..హైడ్రా, ఏర్పడి వంద రోజులు. విపత్తుల నివారణ, ఆస్తులు పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం గత జూలై 29న హైడ్రాను ఏర్పాటు చేస్తూ జీవో 99ను విడుదల చేసింది. హైడ్రా కమిషనర్‌గా ఐపీఎస్ రంగనాథ్‌ను నియమించింది. రేవంత్ సర్కార్ సంకల్పం మేరకు మహానగరంలో చెరువులు, కుంటల్లో భూఆక్రమణాల తొలగింపుపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. వంద రోజుల్లో 310 అక్రమ నిర్మాణాల కూల్చివేసింది. కబ్జాకు గురైన 144 ఎకరాల చెరువులు కుంటల భూముల్ని పరిరక్షించింది. రెండో వైపు చూస్తే ఎన్నెన్నో విమర్శలు. వివాదాలను ఫేస్ చేసింది హైడ్రా. వస్తూ వస్తూనే మాదాపూర్ తమ్మిడి కుంట చెరువులో ఎన్ కన్వేషన్ కూల్చివేతతో హైడ్రా సంచలనం రేపింది. పేద,పెద్దా అనే తేడాలేకుండా చెరువులు, నాలాలు, కుంటాల్లోవెలిసిన అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తూ.. అక్రమార్కుల గుండెల్లో వణుకు రేపింది. హైడ్రా దూకుడు దేశవ్యాప్తంగా చర్చగా మారింది. జిల్లాల్లోనూ హైడ్రా తరహా వ్యవస్థను పెట్టాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. మరోవైపు వివాదాలు, విమర్శలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి.రాజకీయ విమర్శలు ఎలా వున్నా ఆక్రమణల తొలగింపే లక్ష్యంగా హైడ్రా దూకుడు ప్రదర్శించింది. అధికార పార్టీకి చెందిన పళ్లంరాజు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టంది. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గంచెరువు బఫర్‌జోన్‌లో వున్నట్టు గుర్తించి నోటీసులు ఇవ్వడం సహా మార్కింగ్ చేసింది. ఖైరతాబాద్‌లో పార్క్ స్థలాన్ని ఆక్రమించిన షెడ్లను తొలగించి కాంపౌండ్ వాల్ నిర్మించింది. ఆ కాంపౌండ్ వాల్‌ను కూల్చిన వేసిన ఘటనలో ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురిపై కేసులు పెట్టింది హైడ్రా. అటు శివరాంపల్లిలోని కూల్చివేతలను అడ్డుకునేందుకు యత్నించిన ఎంఐఎం ఎమ్మెల్యే ముబిన్‌తోపాటు ఇద్దరు కార్పొరేటర్లపై కేసులు ఫైలయ్యాయి. పాతబస్తీలో ఓవైసీ బ్రదర్స్ అక్రమ నిర్మాణాలను హైడ్రా గుర్తించటం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. కానీ ఇప్పటి వరకు ఓవైసీ బ్రదర్స్ కు చెందిన అక్రమ నిర్మాణం ఒక్క ఇటుక కూడా కదలకపోవటం హైడ్రా పనితీరు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. కూకట్ పల్లి సున్నం చెరువు భూముల్లో వెలిసిన గుడిసెల్ని తొలగించింది. ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేశారనే ఆందోళనలు భగ్గుమన్నాయి. హైడ్రాను రద్దు చేయాలనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సంగారెడ్డి జిల్లాలో భవనాల కూల్చివేతపై విచారణ చేపట్టిన హైకోర్టు హైడ్రా దూకుడును ప్రశ్నించింది. తాము కూల్చలేదని కేవలం పరికరాలు సమకూర్చామన్న హైడ్రా సమాధానంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చార్మినార్ తహశీల్దార్ అడిగాడని కోర్టు భవనాలను కూల్చడానికి పరికరాలు సమకూరాస్తారా? అని ఘాటుగా ప్రశ్నించింది.మరోవైపు మూసీ మిషన్ హైడ్రాపై విమర్శలకు,వివాదాలకు మరింత ఆజ్యం పోసింది. మూసీ పరివాహక ప్రాంతంలో మార్కింగ్‌కు హైడ్రాకు సంబంధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో హైడ్రా దూకుడుకు కాస్త బ్రేక్ పడింది. అనుమతులు వున్న నిర్మాణాలను కూల్చమన్న హైడ్రా? దురాక్రమణలను మాత్రం వదలమని స్పష్టం చేసింది ఇప్పుడు చెరువుల పునరుజ్జీవం పై దృష్టిసారించింది హైడ్రా .. వ్యర్థాల తొలగింపును ముమ్మరం చేస్తోంది.హైడ్రా చర్యలను సవాలు చేస్తూ దాఖలైన వేర్వేరు పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ..హైడ్రాను ఏర్పాటు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని ఇటీవల స్పష్టం చేసింది. ఐతే వంద రోజుల వేళ హైడ్రాపైకి మరో యార్కర్ దూసుకు వచ్చింది. హైడ్రా ఆర్డినెన్స్ చట్ట విరుద్ధమని తెలంగాణ హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. హైడ్రాకు విస్తృత అధికారులు ఇవ్వడం చట్టవిరుద్ధమని మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వేసిన పిల్‌పై కోర్టు విచారణ చేపట్టింది. 3 వారాల్లో కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణ సీఎస్ సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది హైకోర్టు.

# షార్ట్ సర్క్యూట్‌తో షాపింగ్ మాల్స్ దగ్ధం..

## - రూ.10 కోట్ల ఆస్తి నష్టమని ప్రాథమిక అంచనా



జనగామ కలెక్టరేట్: జనగామ పట్టణంలోని ప్రధాన రోడ్డుపై బస్టాండ్ సమీపంలో ఉన్న రెండు షాపింగ్ మాల్స్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో దాదాపు రూ.10 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు. బస్టాండ్ సమీపంలో జనగామ %-% సిద్దిపేట రహదారిపై స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు పక్కన ఈ షాపింగ్ మాల్.. బట్టల దుకాణం కావడంతో మంటలను అదుపు చేయడం కష్టమైంది. ఉదయం 5:30గంటల సమయంలో ముందుగా శ్రీలక్ష్మి షాపింగ్ మాల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి.

షాపింగ్ మాల్ దగ్ధమవుతున్న సంఘటనను చూసిన పరిసరాల్లోని ప్రజలు సమాచారం ఇవ్వడంతో అటు పోలీసులు, ఇటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే పక్కనే ఉన్న విజయ షాపింగ్ మాల్‌కు మంటలు వ్యాపించాయి. దాంతో జనగామలోని అగ్నిమాపక సిబ్బందితోపాటు పాలకుర్తి తదితర ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలను పిలిపించారు. ఇవి బట్టల దుకాణాలు కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దుకాణాల యజమానులు కైలాసం, ఎలగందుల భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇటు బెబ్బులి.. అటు గజరాజు

## వన్యమృగాలతో సంచారం

అదిలాబాద్: అడవుల జిల్లా ఆదిలాబాద్ వన్య మృగాల సంచారంతో వణికిపోతోంది. కవ్వాల్ అభయారణ్యంలో ఇప్పటికే పులి ఎంట్రీ ఇచ్చిందన్న సమాచారం కలకలం రేపుతోంది. మరోవైపు మహారాష్ట్ర తడోబా, తిప్పేశ్వరం అభయారణ్యాల నుండి పులుల వలస.. ప్రాణహిత దాటొచ్చేందుకు సిద్దంగా ఉన్న మదపుటేనుగుల గుంపుతో ఉమ్మడి ఆదిలాబాద్ అటవీ ప్రాంత వాసుల భయం అమాంత పెరిగిపోతోంది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల సమీప అటవీ ప్రాంతంలో పులి సంచారం టెన్షన్ పెడుతోంది. రెండు రోజులుగా బోథ్ మండలంలోని చింతల్ బోరి, చింతగూడ, నేరేడుపల్లె, రేండ్లపల్లిలో సంచరించిన పులి.. నేరేడుపల్లె సమీపంలో ఓ ఆవు పై దాడి చేసి హతమార్చింది.అక్కడి నుండి మాయమైన పులి వజ్జర్ అడవుల్లోకి వెళ్లే అవకాశం ఉందని, అక్కడి నుంచి మహారాష్ట్ర వైపు వెళ్లే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఇదే సమయంలో నిర్మల్ జిల్లా సారంగాపూర్ సెక్షన్ పరిధిలోని ఇప్పచెల్మ, పెండల్దరి అటవీ పరిదిలో పులి కనిపించందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. అటవీ సమీప గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ఫారెస్ట్ అధికారులు.మరోవైపు సారంగాపూర్ మండలం రవీంద్రనగర్‌లో మేకల మందపై పులి దాడి చేసిన సంఘటన చోటుచేసుకోవడంతో అడవి బిడ్డలు భయంతో వణికిపోతున్నారు. ఈ దాడిలో రెండు మేకల మృతి చెందగా ఒక మేకకు గాయాలయ్యాయి. మోహన్ నాయక్ అనే కాపలాదారుడు మేకల మందను మేతకు తీసుకెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు స్థానిక ప్రజలు.మరో వైపు కొమురంభీం ఆసిపాబాద్ జిల్లా సరిహద్దులోని మహారాష్ట్ర లో ఏనుగు సంచారం కనిపించడంతో తూర్పు ప్రాంత ప్రజల్లో భయం రెట్టింపు అయ్యింది. ఆరు నెలల క్రితం మహారాష్ట్ర నుండి ప్రాణహిత దాటి కొమురంభీమ్ జిల్లాలో అడుగు పెట్టి ఇద్దరు రైతులను హతమార్చి వెళ్లిన ఏనుగు తాజా గా మరొసారి జిల్లాలో అడుగు పెట్టే అవకాశం ఉందన్న సమాచారంతో జిల్లా అటవీ శాఖ అప్రమత్తమైంది. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా అహేరీ అటవీ ప్రాంతంలో ఏనుగు కదిలికలను మహారాష్ట్ర అటవీ అధికారులు గుర్తించి కొమురం భీమ్ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో కాగజ్ నగర్ కారిడార్ అటవీ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు అధికారులు.గత ఏప్రిల్ నెలలో మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా అహేరీ మీదుగా ప్రాణహిత దాటి కొమురంభీమ్ జిల్లాలోకి ప్రవేశించిన ఏనుగు ఏప్రిల్ 3న చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు అల్లూరి శంకర్ పై దాడిచేసి హతమార్చింది. 24 గంటల వ్యవధిలోనే ఏప్రిల్ 4న పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారుపోశన్న అనే మరో రైతును వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్తున్న క్రమంలో కాలుతో తొక్కి చంపేసింది. ఈ వరుస సంఘటనలతో ప్రజలతోపాటు అటవీ అధికారులకు కంటిమీద కునుకులేకుండా పోయింది.మదపుటేనుగును సరిహద్దులు కాగజ్ నగర్ కారిడార్ పరిదిలోని అటవీ అదికారులు మూడు రోజులు నానాతంటాలు పడక తప్పలేదు. డ్రోన్ కెమెరాలతో ఏనుగును గుర్తించిన అటవీశాఖ ప్రాణహిత దాటించేందుకు అష్టకష్టాలు పడ్డారు. కేవలం జిల్లా సరిహద్దుకు 35 కిలో మీటర్ల దూరంలో మాత్రమే సంచరిస్తున్న ఏనుగు మళ్లీ ప్రాణహిత దాటి జిల్లాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని మహారాష్ట్ర అటవీశాఖ తెలపడంతో జిల్లా వాసుల్లో భయం అమాంతం పెరిగింది.

# రోడెక్కిన పోలీస్ కుటుంబాలు

కరీంనగర్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు రోడ్డెక్కారు. పోలీస్ అధికారుల తీరు, ప్రభుత్వ విధానంపై మండిపడుతు ఆందోళనకు దిగారు. పోలీస్ డ్యూటీ పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇంటికి రాకుండా పని చేయడం ఇదేం పోలీస్ డ్యూటీలని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఆందోళన కలకలం సృష్టించడంతో పోలీసులు ఆందోళనకు దిగినవారిని అదుపులోకి తీసుకుని వదిలేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ ఉంది. అందులో పని చేసే కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. 40 మంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ఆకస్మాత్తుగా సిరిసిల్ల లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. డ్యూటీ పేరిట కూలీ పనులు, చెత్త ఏరడం, మట్టి పనులు చెపిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ డ్యూటీకి మా భర్తలు చేస్తున్న పనికి సంబందం లేదన్నారు. డ్యూటీ పేరుతో ఇంటికి రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తీరా చూస్తే కూలీల కంటే అద్వానంగా పనిచేస్తున్నారని ఆవేధన చెందారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేస్తున్నారని ఆ విధానం ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పోలీసు విధానం ఉండాలని కోరారు. న్యాయం జరిగే వరకు కదలబోమని భీష్మించారు.కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు ఆగమాగం అయ్యారు. వెంటనే ఆందోళనకారుల వద్దకు చేరుకుని సముదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు ఎంత నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినలేదు. భార్యా పిల్లలను వదిలి కానిస్టేబుళ్ళ మాదిరిగానే అధికారులు పని చేస్తున్నారా? అని ప్రశ్నించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి?. కానీ ఇలా రోడ్డెక్కి ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని అధికారులు సూచించినప్పటికీ కానిస్టేబుల్ భార్యలు కుటుంబ సభ్యులు ససేమిరా అంటు ఆందోళన చేశారు. చివరకు చేసేది ఏమీ లేక పోలీసులు ఆందోళనకు దిగిన కానిస్టేబుళ్ల భార్యలు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని బెటాలియన్ కు తరలించారు. కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు.ఆందోళనకు దిగిన కానిస్టేబుల్ భార్య లు తీవ్ర ఆగ్రహం, ఆవేశంతో మాట్లాడారు. పోలీస్ ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తెలిపారు. డ్యూటీ పేరుతో కూలీ పని చేస్తారని అనుకోలేదన్నారు. నిత్యం డ్యూటీ పేరుతో బెటాలియన్ లోనే ఉండడంతో ఇంట్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి రాకుండా పని చేయడంతో కుటుంబ సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని తెలిపారు. అందరి సమస్యలు పరిష్కరించే పోలీసులు, పోలీస్ కుటుంబాల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెట్టి చాకిరి చేయించడం మాని, ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచే పోలీసుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడం కలకలం సృష్టించింది. కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు హైరానా కు గురయ్యారు. కుటుంబ సభ్యుల ఆరోపించిన వెట్టిచాకిరిపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. అంతర్గతంగా జరిగే పనులు విషయం బహిర్గతం కావడం పై కానిస్టేబుళ్ళను సుతిమెత్తగా మందలించి ఇంకోసారి ఆందోళన దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం.

# బీఆర్ఎస్ పేరు మార్చే యోచన

కరీంనగర్: బీఆర్ఎస్ పార్టీ నుంచి ఈ మధ్య రకరకాల ఫీలర్లు వస్తున్నాయి. మొన్నటికి మొన్న పార్టీ జెండాలో కేసీఆర్ ఫోటోకు బదులు కేటీఆర్ కనిపించారు. ఎవరో అభిమానంతో చేసిందని చాలా మంది భావించారు. కానీ, అంచనా ప్రకారమే పెట్టారట. దీనిపై పబ్లిక్ నుంచి రియాక్షన్ పెద్దగా లేకపోవడంతో.. దాన్ని అంచెలంచెలుగా అమలు చేయాలన్నది ఆ పార్టీ నుంచి ఇప్పుడు వినిపిస్తున్నమాట. జెండాలో ఫోటోయే కాదు.. ఇప్పుడు పార్టీ పేరు సైతం మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఆదిలాబాద్‌లో చేపట్టిన రైతు పోరు సభలో కేటీఆర్ దీనికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అంటే రాష్ట్ర సమితి కాదని.. భారత రైతు సమితి వచ్చే విధంగా మాట్లాడారు. దీంతో పార్టీలో మార్పులు మొదలవుతున్నా యనే సంకేతాలు క్రమంగా బలపడుతున్నాయి. గతంలో ఉన్న గుర్తు, పేరు కేసీఆర్‌కు కలిసొచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించారు. ముఖ్యమంత్రి కావాలన్న కేసీఆర్ కోరిక సైతం నెరవేరింది. కాకపోతే కేసీఆర్ పెట్టిన పార్టీ జెండా గుర్తులు, పేరు కేటీఆర్‌కు కలిసిరాలేదన్నది పార్టీలో మరో వర్గం నుంచి బలంగా వినిపిస్తున్నమాట. ఇంతవ రకూ ఓకే.. నేతల మాటేంటన్నది అసలు చర్చ. మిగతా పార్టీల నుంచి వచ్చినవారు కాకుండా, ప్రత్యేకంగా నేతలను తయారు చేసే పనిలో పడ్డారట కేటీఆర్. ముఖ్యంగా యువకులను పార్టీలోకి తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నారట. దీని సంబంధించి తెర వెనుక గ్రౌండ్ ప్రిపేర్ అవుతోంది.ఉద్యమం నాటి నేతలు, వలస వచ్చిన నేతలను త్వరలో పక్కన పెట్టే ఛాన్స్ ఉందంటూ మరో ఫీలర్ బయటకు వచ్చింది. అందుకే నేతలు పార్టీ నుంచి వెళ్లిపోతున్నా, సైలెంట్‌గా ఉండటానికి కారణం అదేనని అంటున్నారు. మొత్తానికి రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌లో భారీ మార్పులు తప్పవనే సంకేతాలు బలపడుతున్నాయి.

# లక్ష్యం పెట్టుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుచేయాలి

## - త్వరలో ఆయా కంపెనీల ప్రతినిధులతో
## - మారుమూల ప్రాంతాల్లో బస్సుయాత్ర: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క)



హైదరాబాద్: పరిశ్రమలు సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చాలనీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం లక్ష్యాలను నిర్దేశించుకుని సీఎస్ఆర్ నిధులను ఖర్చుపెట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. పలు కంపెనీల ప్రతినిధులతో మారుమూల ప్రాంతాల్లో త్వరలో బస్సుయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పలు కార్పొరేట్ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మంత్రి సీతక్క భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..ఒక్కో కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు. కంపెనీలు పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో తమ సామాజిక బాధ్యతను, కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఒక లక్ష్యంతో సీఎస్ఆర్ నిధులను వెచ్చిస్తే మార్పు తథ్యమని నొక్కి చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న అవకాశాలను, వనరులను, అవసరాలను కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు తెలియచెప్పేందుకు వారితో కలిసి త్వరలో బస్సు యాత్ర చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు దివాకర్ టీఎస్, రాజర్షిషా, పలు కంపెనీలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గులాబీ నేతలకు ఉచ్చు బిగుస్తోందా...

## ఫస్ట్ అరెస్ట్ ..ఆ మంత్రులేనా

హైదరాబాద్: తెలంగాణలో అసలేం జరుగుతోంది..పొంగులేటి మాటలు.. తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నాయ్. కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో.. వివిధ శాఖల్లో జరిగిన అవకతవకలపై జరుగుతోన్న విచారణ తుది దశకు వచ్చిందని? బీఆర్ఎస్ పాలనలో జరిగిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందన్నది పొంగులేటి మాట. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ధరణి లాంటి.. 8 నుంచి 10 శాఖల్లో కుంభకోణాలు జరిగాయని.. అవినీతికి, కుంభకోణాలకు పాల్పడ్డ వారిపై చర్యలకు రంగం సిద్ధమైందని.. అందులో ముఖ్యమైన నాయకులు ఉన్నారని అన్నారు.వారిని అరెస్ట్ చేయాలా.. జీవిత కాలం జైల్లో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుందని.. వారి ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందని పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీపావళి లోపు పేలుతుందని అన్నా.. ఆయన మాటలే థౌజండ్ వాలా రేంజ్ రీసౌండ్ ఇస్తున్నాయ్. దీంతో తెలంగాణలో అసలేం జరిగింది.. ఏం జరగబోతుందన్న ఆసక్తి ప్రతీ ఒక్కరిలో కనిపిస్తోంది. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో జరిగిన అవకతవకలేంటి.. అందులో ఎవరెవరికి భాగం ఉంది.. ఏ శాఖలో ఎంతమేర అక్రమాలు జరిగాయ్.. పొంగులేటి వ్యాఖ్యల తర్వాత జరుగుతున్న చర్చ ఇదే. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని అధికారంలోకి రాకముందు నుంచి ఆరోపిస్తూ వస్తున్న కాంగ్రెస్.. పవర్‌లోకి రాగానే దానిపై రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించింది. కాళేశ్వరంపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్.. తుది నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొదటి దఫా బీఆర్ఎస్ సర్కార్‌లో.. హరీశ్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేయగా, రెండోసారి దఫా ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ స్వయంగా పర్యవేక్షించారు.పీసీ ఘోష్ విచారణలో సంచలన విషయాలు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. తమకేం తెలియదని..సీఎంగా ఉన్న కేసీఆర్ ఆదేశాలను పాటించామని ఇంజనీర్లు, అధికారులు చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అవకతవకలపై.. హరీశ్ రావుతో పాటు.. కేసీఆర్‌పై కూడా కేసులు నమోదు చేసే అవకాశం లేకపోలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయ్.అటు విద్యుత్ కొనుగోళ్లలోనూ బీఆర్ఎస్ హయాంలో భారీగా అవినీతి జరిగిందని భావించిన కాంగ్రెస్ సర్కార్.. దీనిపైన కూడా విచారణ జరిపించింది. జస్టిస్ నర్సింహా రెడ్డి.. ఆ తర్వాత సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బీ లోకూర్‌ను విచారణ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తూ వస్తోంది. ఐతే విచారణలో భారీ అక్రమాలు బయటపడ్డా యని ప్రభుత్వ వర్గాల్లో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తుది నివేదిక వస్తే.. తర్వాత అడుగులు పడే చాన్స్ ఉంది. అప్పుడు సీఎంగా ఉన్న కేసీఆరే విద్యుత్ శాఖను పర్యవేక్షించారు. దీంతో ఆయనపై చర్యలు తప్పవా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయ్. ఇక ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిన బీఆర్ఎస్ సర్కార్.. రాష్ట్రంలో భూములను పెద్దఎత్తున అన్యాక్రాంతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయ్. అసైన్డ్, దేవాలయ భూములు, భూదాన్ భూములతో పాటు.. ప్రభుత్వ భూములను వేల ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు అన్యాక్రాంతం చేశారని? దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని కాంగ్రెస్ పెద్దలు చెప్తున్నారు. మొదటిసారి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహమూద్ అలీ రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉండగా.. రెండవ దఫా సర్కార్‌లో సీఎం కేసీఆరే రెవెన్యూ శాఖకు మంత్రిగా ఉన్నారు. దీంతో ధరణి అక్రమాల్లో మహమూద్ అలీ, కేసీఆర్‌పై కేసులు నమోదు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.గొర్రెల పంపిణీలోనూ పెద్ద ఎత్తున అక్రమాలు.. కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్ పై కేసులు?ఇక బీఆర్ఎస్ సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గొర్రెల పంపిణీలోనూ పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని.. ఇప్పటికే విచారణలో తేలింది. అప్పుడు పశు సంవర్ధక శాఖ మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాస్ యాదవ్ హయాంలోనే గొర్రెల పంపిణీలో అవినీతి జరిగిందని తేలింది. దీంతో ఆయనపై కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెద్ద ఎత్తున సంచలనం రేపింది. చట్టాలను ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధం గా.. అప్పటి ప్రతిపక్ష పార్టీ నేతలు.. సినీ, వ్యాపార, రియల్ ఎస్టేట్ ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారన్న అంశంపై విచారణ ఫైనల్ స్టేజీకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్ మెయిల్ చేసి? వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. దీనికి సంబందించిన విచారణ కూడా తుదిదశకు చేరుకుంది.ఈ వ్యవహారం లో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు.. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు సంబంధం ఉందన్న ప్రచారం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి రేపుతోంది. ఇక హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన ఫార్ములా కారు రేసులోనూ భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. ఇప్పటికే దీనిపై విచారణ జరిపిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ అవినీతిలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని భావిస్తోందట. ఫార్ములా కారు రేసు కుంభకోణంపై అవసరమైతే ఈడీ విచారణకు కూడా ఆదేశించే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అక్రమాలు నిరూపితం అయితే.. కేటీఆర్‌కు చిక్కులు తప్పవన్న చర్చ జరుగుతోంది. ఇవే కాకుండా దళితబంధులో అక్రమాలు, సచివాలయ నిర్మాణంలో అవినీతి.. సచివాలయానికి కొనుగోలు చేసిన కంప్యూటర్ల లో అక్రమాలు లాంటి మరికొన్ని అంశాల్లోనూ తెలంగాణ సర్కార్ విచారణ ముమ్మరం చేస్తోంది.ఇలా ఒక్కొక్కటిగా విచారణ పూర్తి చేసి.. అందుకు బాధ్యులైన బీఆర్ఎస్ ముఖ్య నేతలపై కేసులు నమోదు చేసి.. వరుసగా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. ఐతే అటు పొంగులేటి వ్యాఖ్యలపై కేటీఆర్ స్ట్రాంగ్‌గా కౌంటర్ ఇచ్చారు. .. పొంగులేటి బాంబులు తుస్సే అంటూ సెటైర్లు వేశారు. మరి ఏది నిజం.. ఏం జరగబోతోంది.. విచారణలో తేలిందేంటి.. కాంగ్రెస్ సర్కార్ సర్కార్ ఏం చేయబోతోంది. అరెస్టుల పర్వం మొదలైతే.. ముందుగా జైలుకు వెళ్లేది ఎవరు.. ఏయే కుంభకోణంలో ఎవరెవరు ఇరుక్కుంటారన్న చర్చ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌తో పాటు.. సామాన్య జనాల్లోనూ ఆసక్తి రేపుతోంది.

# వాళ్లిద్దరి పాస్ పోర్టులు రద్దు

హైదరాబాద్: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, మరో నిందితుడు శ్రవణ్‌రావుకు ఊహించని షాకిచ్చింది ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం. ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు పాస్‌పోర్టులను రద్దుచేసింది. దాంతో, అమెరికాలో తలదాచుకున్న వీళ్లిద్దరూ ఇప్పుడు బయటికిరాక తప్పదని భావిస్తున్నారు తెలంగాణ పోలీసులు. ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు పాస్‌పోర్టుల రద్దు అంశాన్ని అమెరికాకు తెలియజేయనున్నారు హైదరాబాద్ పోలీసులు. పాస్‌పోర్టుల రద్దు విషయం అమెరికాకు చేరితే వాళ్లిద్దరినీ బలవంతంగా దేశం నుంచి పంపించే అవకాశం ఉందంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు నివేదించారు హైదరాబాద్ పోలీసులు.ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయ్. ఇప్పుడు రెడ్‌కార్నర్ నోటీస్ ఇచ్చేందుకు ముమ్మర ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ కాప్స్ పంపిన నివేదికను ఇప్పటికే ఇంటర్ పోల్‌కి పంపింది సీబీఐ. దాంతో, అతి త్వరలోనే పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన వెంటనే వీరద్దరూ అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే.ట్యాపింగ్ కేసు ఆరోపణలపై మార్చి 10న కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ అమెరికా పారిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలంటూ పోలీసులు మెయిల్ నోటీసులు జారీ చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌కు రప్పించే విషయంలో పోలీసులు అభియోగ పత్రం నమోదు చేశారు. ఆ తర్వాత రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలంగాణ సీఐడీ ద్వారా సీబీఐకి నివేదిక పంపారు. సీబీఐ ఆ నివేదికను ఇంటర్ పోల్‌కు పంపింది. దీంతో వీరిద్దరిపై త్వరలోనే రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అందోళన వద్దు.. ఫీజు రీయంబర్స్ మెంట్ వస్తుంది

కరీంనగర్: విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించే పనిలో ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లించాలని తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ షూస్ పంపిణీ చేశారు. జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు ఇబతీ కింద షూస్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులకు ముందే పాఠశాలలో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 25 వేల పాఠశాలలో 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. మోడల్ స్కూల్ లో పదేళ్ళ తరువాత ట్రాన్స్‌ఫర్ జరిగిందని, 19 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 35 వేల మందికి బదిలీలు చేశామని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది కోసం నిధులు కేటాయిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. డ్రింకింగ్ వాటర్ అందిస్తున్నామన్నారు. ఉన్నత శిఖరాలకు అదిరోధించాలంటే విద్యార్థులు శ్రమ పడాలి.. మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. షూ పంపిణీ చేయగానే మధ్యాహ్న భోజనం పెట్టగానే మీ లైఫ్ స్టైల్ మారదని, మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే కష్టపడాలని సూచించారు.

# ఉమ్మడి నల్గొండలో ఫ్లోరైడ్ ప్రమాద ఘంటికలు

నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లా పేరు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లోకి ఎపుడో ఎక్కింది. ఈ రికార్డు ఏడు దశాబ్దాల కిందటే నమోదయ్యింది. అయితే, అది ఓ సానుకూల అంశంలో కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్ధేశించిన ప్రమాణాల కంటే ఎక్కువగా నీటిలో ఫ్లోరైడ్ శాతం ఉండడంతో ఈ రికార్డ్ నల్గొండ పేరున రికార్డయ్యింది మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల పరిధిలోని బట్లపల్లి అనే గ్రామంలో భూగర్భ జలాల్లో 10 పిపిఎం (పార్ట్ పర్ మిలియన్ ) ఎక్కువే ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించి ఆ గ్రామం మొత్తాన్ని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారు. ఆ తర్వాత వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలు జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యపై పనిచేశాయి. ఫ్లోరైడ్ పీడనకు ఉపరితల జలాలే శరణ్యమన్న నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వాలు ఆ దిశలో పనిచేశాయి.తెలంగాణ ఆవిర్భావం తర్వాత నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం కింద ఇంటింటికి కృష్ణా తాగునీరు ఇవ్వడం, మిషన్ కాకతీయ ప్రాజెక్ట్ కింద చెరువులను పునరుద్ధరించి నీటితో నింపడతో భూగర్భ జల మట్టాలు పెరిగి ఫ్లోరైడ్ తగ్గిపోయిందన్న అభిప్రాయానికి వచ్చారు.ఈ మేరకు భారత పార్లమెంటులో దేశవ్యాప్తంగా గుజరాత్, ఉత్తరాఖండ్, తెలంగాణలను ' ఫ్లోరైడ్ ఫ్రీ స్టేట్స్ ' గా 2020 సెప్టెంబరులో ప్రకటించారు. దీంతో నల్గొండ ఇక ఫ్లోరైడ్ పీడ నుంచి బయట పడినట్లే అని అంతా భావించారు. కానీ, తాజా అధ్యయనాలు మాత్రం ఫ్లోరిన్ రక్కసి ఇంకా పొంచి ఉందని స్పష్టం చేస్తున్నాయి.రాష్ట్రంలో గత ఏడాది చివరలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులు, ప్రధానంగా కొద్ది మొత్తం ఖర్చు పెడితే పూర్తయ్యి ఫలాలు అందించే అవకాశం ఉన్న ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. వీటిలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్టు ఒకటి.రెండు వారాల కిందట ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పురోగతిపై సాగునీటి శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సమీక్షకు సాగునీటి శాఖ అధికారులు నివేదికలతో హాజరయ్యారు. వీరి నివేదికల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా మరో మారు ఫ్లోరైడ్ గుప్పిట చిక్కే అవకాశం ఉందన్న ఆందోళనను కలిగించే విషయాలు వెల్లడయ్యాయి. నకిరేకల్ నియోజకవర్గంలోని నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో భూగర్భ జలాల్లో 10 పిపిఎం కంటే ఎక్కువగానే ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో 73 మండలాలు ఉండగా 23 మండలాల్లో భూగర్భ జలాల్లో నిర్ణీత పరిమితి, పరిణామాల కంటే ఎక్కువ శాతం ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించారు. నార్కెట్ పల్లి, మునుగోడు మండలాల్లోని గ్రామాల్లో 5 పిపిఎం కంటే ఎక్కవ ఫ్లోరైడ్ ఉన్నట్లు నివేదికల్లో పేర్కొన్నారు.జిల్లాలో నవంబర్ 2022 నాటికి యాభై శాతానికి ఫ్లోరైడ్ నిల్వలు పడిపోయాయని ప్రకటించి నిండా రెండేళ్లు నిండక ముందే తిరిగి ఫ్లోరైడ్ సమస్య తిరగబెట్టడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఫ్లోరిన్ సమస్యతో సతమతమైన 967 గ్రామాల సంఖ్య సున్నాకు చేరిందని నాటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు మంత్రిగా పనిచేసిన కేటీర్ చేసిన ప్రకటన ఇపుడు ఉత్తిదిగానే భావించాల్సి వస్తోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.జిల్లాలో మిషన్ కాకతీయ కింద 142 చెరువులను కూడా పునరుద్దరించారు. దీంతో భూగర్భ జల మట్టాలు భాగా పెరిగడంతో ఫ్లోరైడ్ తగ్గిందనుకున్నారు. ఇండియన్ నేచురల్ రిసోర్స్ ఎకానమిక్ అండ్ మేనేజ్ మెంట్ జరిపిన సర్వేలోనూ ఫ్లోరైడ్ పెరిగినట్లు గుర్తించారు.ఈ సమస్య భారిన పడిన వారు జిల్లాలో 1108 గ్రామాల్లో 19 లక్షలుగా ప్రభుత్వ నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. వీరికి అన్ని రకాలుగా మద్దతుగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లాలో 2013 నవంబరులోనే డిస్ట్రిక్ట్ ఫ్లోరైడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటయ్యింది వాస్తవానికి ఫ్లోరైడ్ సమస్య ఒక్క నల్గొండ జిల్లాకు సంబంధించింది మాత్రమే కాదు. దేశంలో 22 రాష్ట్రాల్లోని 125 జిల్లాలు ఫ్లోరైడ్ భూతం బారిన పడినవే. తాజా నివేదికల మేరకు.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 23 మండలాల్లోని భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ శాతాలు పెరిగాయి. అధికారిక నివేదికల ప్రకారం.. డిండి, దేవరకొండ, చింతపల్లి, నాంపల్లి, మర్రిగూడెం, చండూరు, మునుగోడు, నారాయణపూర్, కనగల్, గుర్రంపోడు, నల్గొండ, తిప్పర్తి, నార్కెట్‌పల్లి, చిట్యాల కట్టంగూరు, చౌటుప్పల్, వలిగొండ, బీబీనగర్, తుర్కపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు తదితర మండలాల్లో భూగర్భ జలాల్లో 2 పిపిఎం నుంచి 5 పిపిఎం వరకు ఫ్లోరైడ్ శాతం ఉన్నట్లు నివేదికల సమాచారం.“ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం ఉపరితల జలాలు మాత్రమే. మర్రిగూడెం మండలంలో తలపెట్టిన శివన్నగూడెం రిజర్వయారు పూర్తయ్యి అందుబాటులోకి వస్తే ఫలితాలు మెరుగుపడవచ్చు. ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంలో శాశ్వత పరిష్కారానికి ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రాజెక్ట్ పూర్తి కావాల్సిందే. భూగర్భ జలాలను తాగునీటికి వినియోగించినన్ని రోజులు ఈ తిప్పలు తప్పేలా లేవు..’ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ‘హెచ్.టి తెలుగు’ తో పేర్కొన్నారు. అయితే, ఫ్లోరోసిస్ లక్షణాల తో ఇటీవల కాలంలో ఒక్క శిశువు కూడా పుట్టినట్లు ఒక్క కేసు కూడా రిపోర్ట్ కాకపోవడం ఒక్కటే సంతోషించదగిన విషయమని అభిప్రాయపడుతున్నారు

# నాలుగు చెరువులతో హైడ్రా పనులు మొదలు

హైదరాబాద్: రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన హైడ్రా, తన పని తాను చేసుకుపోతోంది. రాబోయే ఆరునెలల్లో చేయబోయే టార్గెట్‌ను ఫిక్స్ చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాలుగు చెరువులను సుందరీకరణ చేయనుంది. ప్రస్తుతం ఆయా పనుల్లో బిజీ ఉంది.హైదరాబాద్ డిజాస్టర్ రెన్స్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ–హైడ్రా దృష్టి పెట్టింది. ఓ వైపు ప్రభుత్వ భూములను కాపాడుతూనే మరోవైపు చెరువులను సుందరీకరణ చేయాలని నిర్ణయించుకుంది. తనను తానే టార్గెట్ ఫిక్స్ చేసింది.హైదరాబాద్ సిటీలో చెరువుల పూర్వభవానికి పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. తొలివిడతగా నాలుగు చెరువుల సుందరీకరణను ఆరు నెలల్లో పూర్తి చేసేలా ప్లాన్ చేసింది. వాటిలో బాచుపల్లి– ఎర్రగుంట చెరువు, మాదాపూర్– సున్నం చెరువు, కూకట్‌పల్లి–నల్లచెరువు, రాజేంద్రనగర్– అప్పచెరువును ఎంపిక చేసింది.ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్‌లో ఒక్కో చెరువును ఎంపిక చేసుకుంది. తొలుత ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మార్కింగ్ పూర్తి చేయనుంది. దీని కోసం నెలరోజులు కేటాయించనుంది. తర్వాత చెరువుల చుట్టూ ఫెన్సింగ్, ఆ తర్వాత సుందరీకరణ ఇలా దశల వారీగా వాటి పనులు చేయనుంది.దాదాపు 200 కోట్లతో చెరువుల బ్యూటిఫికేషన్‌కు చర్యలు చేపట్టనుంది. నాన్ రియల్ ఎస్టేట్ సంస్థలకు సీఎస్ఆర్ కింద వాటిని అప్పగించాలని ఆలోచన చేస్తోంది. ఆక్రమణల నుంచి కాపాడిన చెరువుల వద్ద ఇప్పటికే సీసీ కెమెరాలతోపాటు సెక్యూరిటీ ఏర్పాటు చేయనుంది. వచ్చే ఏడాదిలోపు మిగిలిన చెరువులను సుందరికరణ చేసేలా ప్రణాళికలు రచిస్తోంది.

# టార్గెట్... పదవులు..

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ అయ్యిందా? మూడు ఎమ్మెల్సీ సీట్లు గెలవాల్సిందేనా? స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా అడుగులు వేయనున్నారా? వీటిలో సక్సెస్ అయ్యినవారికే పదవులా? ప్రస్తుతం అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.బాహుబలి మూవీలో కాలకేయుడ్ని అంతం చేసిన వారికే.. మహిష్మతి సింహాసనం అప్పగించాలన్నది యువరాజులకు టార్గెట్ ఫిక్స్ చేశారు శివగామి. ఇదే పరిస్థితి తెలంగాణ బీజేపీ నేతల వంతైంది. తెలంగాణలో ప్రభుత్వ వైఫల్యాలని ఎండగట్టి.. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాషాయపార్టీ అడుగులు వేస్తోందట. అందుకే.. టీ–బీజేపీ నేతలు దూకుడు పెంచారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. కాషాయ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోందట. నేతల మధ్య ఉన్న విభేదాలు పక్కన పెట్టి.. పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టానం పావులు కదుపుతోందట. అందుకే.. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్ వేగంగా పావులు కదుపుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. రేవంత్‌రెడ్డి సర్కారు అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల్లో ఏవైనా తప్పిదాలు ఉంటాయని కాషాయనేతలు వెతుకుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకూ అన్నదాతల సమస్యలపై పోరాటాలు చేస్తూ వస్తున్న రాష్ట్ర బీజేపీ.. తాజాగా మూసీ, హైడ్రాపై ఫోకస్ పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఇప్పటి వరకు ఆ పార్టీలో అధ్యక్ష, మిగతా విభాగాల పదవుల కోసం నేతల మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. తెలంగాణ అధ్యక్ష రేసులో ఉండే నేతలకు ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు అగ్నిపరీక్షగా మారాయి.సార్వత్రిక ఎన్నికల తర్వాత తెలంగాణ బీజేపీ నేతలకు టార్గెట్ ఫిక్స్ చేసింది హైకమాండ్. త్వరలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాలని, దీని లక్ష్యంగా ఇప్పటి నుంచే అడుగులు వేయాలని నేతలకు సంకేతాలు వెళ్లాయి.బీజేపీ పార్టీ ఆఫీసులో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యనేతలు, వివిధ మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నేతలు హాజరయ్యారు.ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దృష్టి సారించింది. సభ్యత్వం నమోదు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆందోళన చేయాలని భావించింది. ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, ఆందోళన కార్యక్రమాలపై కమిటీ నేతలతో చర్చించారు.రెండు లేదా మూడు రోజుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు సునీల్ బన్సల్. ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీలో ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, ప్రదీప్ కుమార్, కాసం వెంకటేశ్వర్లు ఉన్నారు.ఇదే సమయంలో అటు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసింది. అనుసరించాల్సిన వ్యూహం సంబంధిత కమిటీలతో సమావేశమయ్యారు కిషన్ రెడ్డి, సునీల్ బన్సల్. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు.ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంటక రమణరెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, బూర నర్సయ్యగౌడ్, ఆరూరి రమేష్, వినోద్ రావు, బంగారు శృతి ఈ కమిటీలో కీలక నేతలు.ఈ రెండు ఎన్నికల్లో పార్టీని సక్సెస్‌గా నడిపిన నేతలకు పదవులు ఇవ్వడం ఖాయమనే చర్చ కమలనాథుల్లో జరుగుతోంది. పార్టీని బలోపేతం చేయడమేకాదు, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎవరనేది కూడా తేలిపోనుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణ కాషాయ దళంలో కొంత స్తబ్ధత కనిపించింది. సభ్యత్వ నమోదుపై పార్టీ దృష్టి పెట్టడంతో.. మిగతా కార్యక్రమాలపై పెద్దగా ఫోకస్ చేయలేకపోయారట. నేతల మధ్య సమన్వయ లోపంతో క్యాడర్‌లో గందరగోళ పరిస్థితులు నెలకున్నాయనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో జాతీయ అధినాయకత్వం.. తెలంగాణ బీజేపీలో నెలకొన్న అయోమయ పరిస్థితులకు ఫుల్ స్టాఫ్ పెట్టాలని నిర్ణయం తీసుకుందట. బీజేపీ రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జ్ సునీల్ బన్సల్.. రెండురోజుల పాటు తెలంగాణలో పర్యటించారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య సమన్వయంపై విడివిడిగా నేతలతో భేటీ అయ్యారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలకు మధ్య గ్యాప్ ఎందుకొచ్చిందనే అంశాలపై బన్సల్ ఆరా తీసినట్లు సమాచారం.తమ నియోజకవర్గాల్లో పార్టీ నేతల తీరుతో ఎదురవుతున్న ఇబ్బందులను సునీల్ బన్సల్‌కు పార్టీ నేతలు, శ్రేణులు చెప్పుకున్నారట. వారంతా సమస్యలను బన్సల్ దృష్టికి తీసుకెళ్లారనే వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీ సిద్ధాంతం తెలిసిన వారిమని.. సీనియర్ అనే భావంతో కొందరు. కొత్తవారిని పార్టీలో తక్కువ చేసి చూస్తున్నారంటూ బన్సల్‌కు ఫిర్యాదు చేసినట్లు టాక్ నడుస్తోంది. సభ్యత్వ నమోదు జరుగుతున్న తీరుపైనా ప్రజాప్రతినిధులను.. పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ అడిగి తెలుసుకున్నారట. పార్టీ అంతర్గత వ్యవహారాలను మీడియా ముందు ఎవరూ ప్రస్తావించవద్దని.. సునీల్ బన్సల్ తెలంగాణ నేతలకు కఠినంగానే చెప్పినట్లు సమాచారం.మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతలకు హైకమాండ్ బిగ్ టాస్క్ ఇచ్చినట్టేనని అంటున్నారు.

# భువనగిరి సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

హైదరాబాద్: భువనగిరి సబ్ జైలు నుంచి ఓ రిమాండ్ ఖైదీ పరారయ్యాడు. అయితే ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే.. ఈనెల 22న రిమాండ్ లో ఖైదీని జైలు సిబ్బంది వైద్య పరీక్షల నిమిత్తం సమీప ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లారు. అయితే ఈ తరుణంలోనే పోలీసుల కళ్లు కప్పి ఆ ఖైదీ అక్కడి నుంచి సైలెంట్ పరార్ అయ్యాడు. అయితే.. ఈ విషయం ఎక్కడా బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించారు పోలీసులు. అనంతరం రిమాండ్ ఖైదీని తిరిగి పట్టుకొని గుట్టు చప్పుడు కాకుండా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. ఈ క్రమంలో పోలీసుల అజాగ్రత్త పై పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి..

ఏర్గట్ల: ఏర్గట్ల మండలకేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో వ్యక్తికి కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఏర్గట్ల ఏఎస్సై లక్ష్మణ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏర్గట్ల మండలకేంద్రానికి చెందిన గాండ్ల నాగయ్య తన ఎక్సల్ వాహనంపై బట్టాపూర్ నుండి ఏర్గట్లకు వస్తుండగా, బట్టాపూర్ గ్రామానికి చెందిన బాలె శ్రీనివాస్ ఎక్సెల్ ను ఢీ కొనడంతో నాగయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**